113. కేవలపవిత్రమైనపరమాత్మయందు-ఆకార విహీనమైన - నిర్గుణపరమాత్మనుజూచిన - అలాగేతోచును,కారణకార్యరూపమైనజగత్తనిచూచిన - అలాగెతోచును-అదెట్లంటే - దారుమయమైన - గజములవలెనే యొకటీటిరెండు విధాలకనుపడును.

114. స్ఫటికవిరచితమైన కుంచములో - వెలుగుచున్న దీపమువలే - బయిట - లోపల - వ్యాపించి - కేవలాత్మకనుపడుచునున్నది.

115. స్ఫటికము - స్ఫటికకాంతియును - యేకమైనట్లు - సూర్యుడు - యెండవాకటైనట్లు - వనగళ్లు - వుదకం - వాకటేఅయినట్లు - విశ్వమునకుపరమాత్మకు, అళాగే వేరులేదు.

116. కారణంబ్రహ్మ - కార్యంవిశ్వం - కార్యకారణ ములకు కర్తయై - కలసి - మెలసి - మఱికార్యకారణాతీతుడై - తానేయుండును.

117. దేహములోవసించి-జీవునికిమూలమవుచు - సూర్యునివలెనె - దేహికిదేహానికి - విదేహియై - అతీతుడై- కేవలాత్మప్రకాశించును.

118. నిజమైనవాక్యమొకటిచెప్పెదవినుండు- జగములుఆభాసేకాని - నిశ్చయముకావు-నీమనస్సుకు నిశ్చయమంచు తోచెనా ! కేవలాత్మజగత్తనీతెలుసుకో - వేరేఅనుకోకు.

119. ఎకటడజూచినకేవలాత్మేనిండియున్నది - దానివలనజగత్తువేరేపుట్టివున్నదంటివా - దానికివేరుకాదు - అదెట్లంటేని - సింహ్వాంకడుపున సింహ్వామేపుట్టిందనవలెగాని-మెద్దుపుట్టిందిఅనరాదు.

120. అట్టిపరమాత్మవునీవే - యెకటడచూచిన-అకటడనల్లానీవేవిశ్వమంత్తయునీవే.

121. నిఖిలమునీప్రతిబింబమేకాని - మరివకటికాదు-అదెట్లంటే - దర్పణములోని - నీడ, తనకువేరుకాదు.

122. అనరాక - కనరాక - వినరాక - బుద్ధిచేతన యినగైకొనరాక - అగమ్యమై - వుండేఘనమఖున - పరమాత్మవు - నిశ్చయముగానీవేసుమా.

123. గురుడుదెల్పిన బోధకారణమేదో - బ్రంహ్మాదిసురలకైనా - అప్రాప్యమేదో । సర్వవేదాంతార్థసారంమేదో । విశ్వోద్భవస్థితి విలయములకుస్థానంమెదో - యెప్పుడువొకటి-తీరుగా వుండేదిమేదో-యెరుకలకు యెరుకరూపమైయెరిగేది యేదో - చిన్మాత్రకమీద జెలగేదిమేదో-ఆదిమధ్యాంత రహితమైనదిమేదో - మూడిటిమీద నెలకొన్నముఖ్యంమేదో - అదెపరమప్రకాశమైన ఆత్మరూపం - అదే నీనిజరూపము.

124. పరమైనలాభం లేనిదిమేదో - పరమైనసౌఖ్యం తోచినదిమేదో, పరమైనలాభాన్ని తెలియనిదిమెదో, అదేపరమాత్మ, అట్టిపరమాత్మ వే-నీవు.

125. సచ్చిదానంద, విజ్ఞానత్వబుద్ధినిమీరి, యోగములపైనజేరి, పరమకారణమై ప్రకాశించెదే పరబ్రహ్మరూపం, అదే-నీవు.

126. సర్వసత్తావిశిష్టమై, సర్వనిర్మలమౌచూ, నిశ్చలంగావుండేది, సంవిదానందభోధైక, సత్ప్రకాశం, అదెనీరూపం, యెన్నిమాట్లు జెప్పినయిదేజాడ, రెండవదిలేక, యేకమైవుండేదేఆత్మ, ఆయాత్మవు-నీవే, నేనునీవే, భేదమనేదిలేక సుఖముగానుండుమూ.

సగుణనిర్గుణధ్యాన ప్రకరణం.

127. శ్రీగురుధ్యానంమేలాగుజేయవలెనంటే, ధ్యానం అయిదువిధములై యుండును । అదెట్లంటేని మూఢభక్తిచేత, లోహాదిప్రతిమలయందు మనుస్సునుంచి, ధ్యానముచేయడముపేరు - అధమాధమము, శివకేశవాదులను పాదాంగుష్టంమొదలుచేశిశిరస్సుదాకా - మనస్సునేతధ్యానముచేయడము పేరుఅధమధ్యానం.

128. మనుష్యరూపంధరించిన గురువును, పాదాదిశిరస్సుపర్యంత్తంస్థిరమనస్సుచేత, ధ్యానించడముపేరు - మధ్యమధ్యానం.

129. పూంతమానసుడవుకొనుచూ । రేచకపూరకములచేత, వాయువుల జయించి సమదృష్టినిలిపి, లక్ష్యంచేత ప్రణవ మయమయిన, చితకళానే, పరమరూపాన్ని ధ్యానించుట పేరు - ఉత్తమధ్యానమనబడును.

130. దేహానికి । యింద్రియాలకు । మానసధర్మ కోటికి । నేను విలక్షణుడనన్ని । వీటినన్నింటిని గుర్తెరిగే ద్రష్టను । నిజబోధరూపుడను । శాశ్వతవస్తువను । అనిజ్ఞప్తిచేత చూచేదే, ఉత్తమోత్తమధ్యానం-యీచెప్పిన అయిదుధ్యానములు, గుణధ్యానములు.

131. నిర్గుణధ్యానం యేలాగంటే, అది రెండు విధము లై యుండునూ, అదెట్లంటేని, తుర్యంఅనేది, తుర్యాతీతం అనేది విధములు- ౨॥

132. అందు, తుర్యధ్యానం యేలాగంటే। తను, మనో, ధర్మములవిడిచి।తత్వసారవిజ్ఞాన రూపాన్ని తెలశి, కేవలానంద, సంపూర్ణభావమును జెందడమే, తుర్యధ్యానమనబడును.

133. పరమాత్మ, విశ్వము,కలిశీ కలియకనుండును।అదెట్లంటే, పరిపూర్ణ ఘటములో వుండే గగనంవలెనే, అని తెలిశి। విశ్వములో వెల్గుచుండి, లేకుండుటే - తుర్యధ్యానమనబడును । అదే - బ్రహ్మానందమనబడును.

134. తను, మనః, ప్రాణ, ధర్మసముదాయమునకు। పరస్పరమైన, ఆత్మతత్వమును దెలిశి।అట్టిపరమపద, నిర్గుణస్థానమును బొందడమే తుర్యాతీత ధ్యానమనబడును

135. సందులేక సర్వమందును, తానేఅయ్యుండి।యెందునా అంటక వుండిన్ని అంటివుండి । ఆకాశమువలెనే,కానరాకవుండేది యేదో । దాన్ని జెందడమే తుర్యాతీతమనబడును.

136. అజాడ్యం దేహవిషయం। సంవిదాకృతి చేత వెలుగు దాని మనసం జేయము । మనోధర్మం। వీటిని దాటడమే-తుర్యాతీతం.

137, మూటి, మూటి, మూటి । నాల్గింటిని దాటి, మేటిగోటునజేరి । అకడ లీనంగావడమే తుర్యాతీతం.

138. సుస్థిర భావమునుజెంది।తరంగములులేనిసముద్ర మువలెనే।నిండివుండును । పర్వతము వలెనే-కదలక వుండు ను, తెలివిగల్గికదలని దీపమువలెనే, నిలిచి యుండును, అదే తుర్యాతీతం.

139. తనుత్రయం అవస్థాత్రయం జీవత్రయం మె కడబుట్టి మెకడలయమొందునో । వీటిపుట్టుకప్పుడూ, వీటినాశనమప్పుడూ, సాక్షిగా మెప్పటికి యేకరీతిగా,యే దివుండునో, దానిని జెందడమే - తుర్యాతీతం.

140. వెల్గులోపలి వెల్గును । వెలిగించిచూచిన, వెల్గుల న్నియుమల్గిననుకొనకు వెల్గేదియేదోదాన్ని । మెలగడమే, తుర్యాతీతం.

141. పరమముఖ్యమైన । పరమాత్మ తేజము। నేనేనని మనస్సుయందు నిశ్చయించుకొని।అందులీనముగావుండడమే, తుర్యాతీతం.

142. ఇదే తుర్యాతీతం । యిదే మోక్షఫలబ్ధి । యి దే చిత్తలయం । యిదే పరమాత్మైక్యం । యిదే కేవల స మాధి.

143. ఇదే నిజము । యిదే నిర్వికల్పం, యిదేనిశ్చి తార్థం । యిదే విబుధవేద్యం । యిదేతత్వం।యిదేస్వాను

భూతి । యిదే నిర్గుణధ్యానం। యిదే సకలానికీ మూలం। యిదే తరుణోపాయం-యీ పరమార్థం మనోహరమై, భవహరమై, సురుచిరమై । సుఖకరము అవుచూ భాసిల్లును.

ముక్తిప్రకరణం.

144. ముక్తి అనఁగా యెటువంటిదంటే।లింగశరీరము మొదలైన నాల్గుశరీరాలు । వాసనాక్షయములై, భంగములాయనా ముక్తిగల్గును । అదెట్లంటే । స్థూల సూక్ష్మ కారణ మహాకారణ । తుర్యములనేవి, యీ అయిదు శరీరాలు కలవూ । అందులో స్థూలశరీరం మాయకు మూలమైనస్థలం । లింగశరీరం మనస్సుకునిల్పట్టు । కారణదేహం జీవునికి నిజస్థానం । మహాకారణ శరీరం యీశ్వరునికి యిల్లు । తుర్యం । ఆనందానికిస్థానం । అన్నింటికీపైన ప్రకాశించేది.పరమాత్మ స్వరూపం । ఇది మొదలుకొని స్థూల దేహపర్యంతం వొకటిని వొకటి అనుసరించి వకదాని సత్తాచేత వకటి వెలుగుచుండును.

145. ఇన్ని శరీరములలో పల స్థూలసూక్ష్మ శరీరాలు రెండునుకార్యాకారణ, మవుకొంచూ-వుండునూ, సమస్త కార్యములనుసూక్ష్మ దేహంచేయించేది, స్థూలదేహంచేస్తు వుండేది,యిందువలనకర్మండుదయించి, ఆకర్మంమూడువిధములైయ్యుండును,అదెట్లంటేని,జన్మజన్మాలకుసరిపోక శేషిం

150. శరీరముకంటే మునుపు, శరీరంవున్నప్పుడు, శరీరము, పోయినవెనుకా, యెప్పుడూవకరీతిరుగానే పరిపూర్ణమునిండియుండును. మాయనడుమ వచ్చును, నడుమనే పోవును, మోక్షమనంగా వేరే మూడులోకాలయందు లేదు, వెదకిచూచే టందుకు దానికి ఆకారంలేదు, తనను తానుగుర్తెరిగి, తనసంగ్గం విడువడమే, మోక్షమవును, యిదేవిదేహముక్తి, యిదేపరమాత్మైక్యం, యిదేభవవిరహితం, యిదేచిత్తవిలయం, యిదేసంసారవాసనాక్షయము. ఇతిసర్వార్ధములను సారసంగ్రహముగా వ్రాయబడినది.

శ్రీమత్పరశురామ నృసింహ్వాదాసకృత చూర్ణిక.

శ్రీమద్రామమడుగు శ్రీశివరామ దీక్షిత నిజగురుస్తవం.

151. శ్రీమద్గురు కరుణాకటాక్ష వీక్షణ విచక్షణ సంపూర్ణ, ఋగ్యజస్సామాధర్వణతరీ-వ్యాకరణ మీమాంసభాట్టప్రభాకర, వేదవేదాంతశాస్త్రాగమఅష్టాదశపురాణేతిహాసపరిశీలనం। శిష్యజనపరిపాలనం॥ నిత్యానిత్యవస్తువివేక-ఇహాముత్రార్థఫల భోగవిరాగ - శమదమశాంతి తితీక్షా-శ్రద్ధోపరతి-ముముక్షుత్వస్వస్తికారోపణస్పర్శ-త్రివిధదీక్షాపరం। భక్తవశీకరం॥ యమనియమాసనప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధ్యష్టాంగ యోగ, మంత్రలయహటరాజయోగ నిష్ఠాగరిష్ఠాత్మ ధ్యానరాధా

యంత్రషణ్ముఖీ, శాంభవిఖేచరిముద్రాభ్యాస, ఆధారస్వా ధిష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాజ్ఞేయ సహస్రార చక్రపరిశోధకం । ఆత్మబోధకం ॥ ఆకాశవాయురగ్ని జల పృథ్వీశబ్ద స్పర్శరూప రసగంధశ్రోత్ర త్వక్చక్షు జిహ్వ ఘ్రాణ, వాక్పాణిపాదపాయూపస్థ, వచనదానగమన విస ర్గానంద,మనోబుద్ధిచిత్తాహంకార, ప్రాణాపానవ్యానో దాన సమానాన్నమయప్రాణమయ, మనోమయవిజ్ఞాన మయానందమయ,పంచకోశవిశేషవిమర్శ సచ్చిదానందం॥ వందితమునిబృందం॥ స్థూలసూక్ష్మకారణమహాకారణ, విశ్వ తైజస, ప్రాజ్ఞప్రత్యగాత్మ, సత్వరజస్తమశ్శుద్ధ, సాత్విక, జాగ్రత్స్వప్నసుషుప్తి, తుర్యావస్థా కారోకార మకార ఓంకార మాతృకాచతుష్టయ విచారణీయ్యం । తనుచతుష్ట యాతిశయం॥ ఈశ్వరతనుచతుష్టయ విరాట్హిరణ్యగర్భ అవ్యాకృత ఈశ్వర, సద్యోజాతవామదేవఅఘోర తత్పురు ష ఈశాన పంచబ్రహ్మశరీర, నివృత్తి ప్రతిష్ఠావిద్యాశాంతి శాంత్యతీత పంచవిషయ క్రియాశక్తి, జ్ఞానశక్తి, ఇచ్ఛా శక్తి, ఆదిశక్తి, పరాశక్తి, పంచకళా బ్రహ్మవిష్ణురుద్ర ఈశ్వర సదాశివ పంచకతోత్పత్తి॥ స్థితిప్రళయ సర్వసా క్షి॥ సూర్యచంద్రాగ్నిబ్రహ్మానందాతిశయస్థాన, సర్వకర్తృ త్వ సర్వపాలకత్వ సర్వ సంహారకత్వ సర్వ నియంతృత్వ సర్వభోక్తృత్వ సర్వేశ్వరత్వాది షడ్గుణైశ్వర్య భోగానుభ

వం । మహానుభావం । ఇడాపింగళా సుషుమ్నాంతర్గత బంధత్రయ రేచకపూరక కుంభక మూలాంధర, జాలాంధర, వొడ్యాణ బంధవిమోచన, శ్రవణమనన నిదిధ్యాసన, వర్ణాశ్రమ కులగోత్ర నామరూప షడ్భ్రమ, క్షుత్పిపాస, జరామరణ, సుఖదుఃఖ, షడూర్మి రహిత ముక్తికాంతాసహిత తత్వమస్యాది మహావాక్యార్థ లక్ష్యార్థ బ్రహ్మైక్యానుసంధాన, నాదుబిందుకళాతీత, అద్వయ । అవాచ్య అచింత్య అవ్యయ నిత్యశుద్ధ బుద్ధ ప్రజ్ఞాన ఘననిర్వికల్ప నిర్వచన నిర్వికార నిరాకార నిశ్శబ్ద నిరతిశయ నిరుపమాన నిర్మల నిర్గుణ నిరవయవ, నిరంధ్రనిర్విశేష నిరుపద్రవ, నిషిద్ధ నిష్కర్మ నిష్కళంక నిష్ప్రపంచ నిరంజన నిరాభాస, సర్వవికార శూన్యసహజామనస్క । రాజయోగసమాధ్యా ధ్యక్షం। శ్రీశివరామదీక్షం॥ తచ్చరణ సరసీరుహాయుగళ సంజనిత మకరంద బిందుసందోహాస్వాదమత్త భృంగాయమాన, పరశురామాన్వయాంబోధి, శరచ్చంద్రికాపూర్ణ సుధాకర, శ్రీమత్కౌండిన్యమౌని గోత్రోద్భవ కోటేశ్వర నామధేయ, తత్పత్నీసుబ్బమాంబా గర్భసంజాత, వేంకటనారసింహ, దాసోహం సంతతంభజామి.

సప్తశ్లోకభాగవతము.

152. శ్రీభగవాన్వాచ॥ శ్లో॥ జ్ఞానంపరమగుహ్యంమే। యద్విజ్ఞానసమన్వితం। సరహస్యంతదసంగంచ । గృహాణగది

తంమయా॥ ౧॥ యావాహంయథాభావః। యద్రూపగుణ కర్మకః । యద్వైత త్త్వ విజ్ఞాన । మస్తుతేమదనుగ్రహాత్॥ ౨॥ అహమేవాసమేవాగ్రే । నాన్యద్యత్సదసత్పరం । పశ్చాదహంయదేతచ్చ ॥ యోవశిష్యేతసోస్మ్యహం॥ ౩॥ ఋతేర్థంయత్ప్రతీయేత । నప్రతియ్యేతచాత్మనీ । తద్విద్యాదాత్మనోమాయాం । యథాభాసోయథాతమః॥ ౪॥ యథామహాంతిభూతాని - భూతేషూచ్చావచేష్వను । ప్రవిష్టాన్యప్రవిష్టాని-తథాతేషునతేష్వహం॥౫॥ ఏతావదేవజిజ్ఞాస్యం।తత్త్వజిజ్ఞాసునాత్మనః । అన్వయవ్యతిరేకాభ్యాంయత్స్యాత్సర్వత్రసర్వదా॥౬॥ శ్లో॥ ఏతన్మతంసమాతిష్ఠ । పరమేణసమాధినా । భవానకల్పవికల్పేషు।నవిముహ్యాతికర్హిచిత్॥౭॥ ఇతి భాగవతం సంపూర్ణం॥

శ్రీసీతారామనిజగురుస్తవపంచరత్న - శ్లోకములు.

శ్రీమద్భాగవత, శ్రీకృష్ణదేశిక ప్రభు మహారాజు కృతం.

153. శ్లో॥ నమస్తేనమస్తేమహీజాహృదీశా । నమస్తేనమస్తేమహాఘౌఘనాశా । నమస్తేనమస్తేదినేశప్రకాశా।నమస్తేనమస్తేస్తుభద్రాచలేశా॥ ౧॥

శ్లో॥ నమస్తేనమస్తేసదానందరూపా । నమస్తేనమస్తేషడాస్యప్రతాపా । నమస్తేనమస్తేచిదాకాశదీపా। నమస్తేనమస్తేస్తుభద్రాద్రిభూపా॥ ౨॥

శ్లో॥ నమస్తేనమస్తేరమానేత్రకామా । నమస్తేనమస్తే రణస్థానభీమా । నమస్తేనమస్తేమునిస్తుత్యనామా । నమస్తే నమస్తేస్తుభద్రాద్రిధామా॥ ౩॥

శ్లో॥ నమస్తేనమస్తేశ్రితశ్రీడరోజా । నమస్తేనమస్తేజగత్సృష్టిబీజా। నమస్తేనమస్తేస్తునాభీసరోజా। నమస్తేనమస్తేస్తుభద్రాద్రిరాజా॥ ౪॥

శ్లో॥ నమస్తేనమస్తేస్తుగాంగేయవాసా। నమస్తేనమస్తేంఘ్రిగంగానివాసా । నమస్తేనమస్తేసుధాంబోధివాసా। నమస్తేనమస్తేస్తుభద్రాద్రివాసా॥ ౫॥

ఇతి శ్రీమద్భాగవత శ్రీకృష్ణ దేశికప్రభు విరచిత పంచ రత్నములు సమాప్తము.

శ్రీ శ్రీధరస్వామికృతం.

నిర్వాణద్వాదశశ్లోకః - అచలవిషయం

154. శ్లో॥ ఆత్మానమఖిలాధారం।త్యక్త్వావా సనయాసహ । సదాసుషుప్త్యవస్థస్థే । జ్ఞానకర్మవివర్జితాత్॥

శ్లో॥ కర్తృత్వంకారయితృత్వం।సదానాస్తికదాచిత్। సదాసుషుప్త్యవస్థస్థే । భ్రమమూల వివర్జితాత్॥ ౨॥

శ్లో॥ సదాశరీరరహితం।జన్మకర్మనివారణాత్ । సదాసుషుప్త్యవస్థస్థే । జ్ఞానకర్మవివర్జితాత్॥ ౩॥

శ్లో॥ ఏకస్యమూలం శూన్యంహి। ఏకంనాస్తికదాచన।
సదాసుషుప్త్యవస్థస్తే । విశిష్టాద్వైతవర్జితాత్॥ ౪॥
శ్లో॥ సర్వమస్తీతికోవేద, నాస్తీతీకేన నిర్ణయః। సదా
సుషుప్త్యవస్థస్తే। అస్తినాస్తీతివర్జితాత్॥ ౫॥
శ్లో॥ చిత్రావిచిత్ర సామార్థ్యం । జ్ఞానేనసహనశ్యతి॥
సదా సుషుప్త్యవస్థస్తే। జ్ఞానాజ్ఞానవివర్జితాత్॥౬॥
శ్లో॥ సదావికారరహితం, భావాభావవివర్జితాత్।
సదాసుషుప్త్యవస్థస్తే । సర్వద్వంద్వనివారణాత్॥ ౭॥
శ్లో॥ సదాసదసద్రహితం, సుఖదుఃఖవివర్జితాత్।సదా
సుషుప్త్యవస్థస్తే, చిజ్జడద్వంద్వవర్జితాత్॥ ౮॥
శ్లో॥ ఉత్పత్త్యాదిత్రయం శూన్యం, కార్యకారణవర్జి
తాత్,సదాసుషుప్త్యవస్థస్తే।విభాగరహితంసదా। ౯॥
శ్లో॥ విభాగాన్యం మూలశూన్యం।సర్వదైకప్రకారతః।
సదాసుషుప్త్యవస్థస్తే । నతుజన్మకదాచన॥ ౧౦॥
శ్లో॥ నానుభావోనచంజ్ఞానం, ధ్యానకర్మనచక్వచిత్।
సదాసుషుప్త్యవస్థస్తే । సాధనద్వయవర్జితాత్॥ ౧౧॥
శ్లో॥ సదా ఆద్యంత్తరహితం, అంతర్బాహ్యావివర్జి
తాత్।సదాసుషుప్త్యవస్థస్తే,శ్శంకానాస్తికదాచనా॥౧౨॥

ఇతి, శ్రీ శ్రీధరస్వామి విరచిత నిర్వాణ,
ద్వాదశ శ్లోక సంపూర్ణం.

శ్రీశంకరప్రభు మహారాజులవారు చెప్పిన లోకోక్తి ముచ్చట వేదాంతము.

బీజభర్జనం

155. లక్ష్యత్రయమనే పొయిమీద, మండలత్రయమనే మంగలంబెట్టి-సుజ్ఞానాగ్ని నిదరికొలిపి,మహావాక్య,వాక్యార్థములను ధరియించి, కర్మతుషా ఛన్నమైన, బీజాంన్ని విద్వద్గరిష్ఠుడగు నిజగురుప్రభుడు వేచితే, పునర్జన్మాంకురంలేక అనుభవయోగ్యమైయుండును।యీావిత్తనంమళ్లీ మొలవదు.

త్రిపురసంహారం

156. బిందువనేకోదండమునకు.నాదమనేగుణమెక్కించి-కళయనే సాయకముతొడిగి-సాధనచతుష్ఠయమనే గుర్రములగట్టినవిజ్ఞానరథం మీదనెక్కి-వివేకసారథినిర్మలవిచారరజ్జువుగానినడుప, ధృఢనిశయాట్టోపదీపిత జీవాఖ్యశివుడు తనుత్రయమనెపురత్రయాంన్ని,దగ్ధముచేశిశంకరుడయ్యెను.

అమృతపానం.

157. నిజగురుడనే నారాయణుడు మహావాక్యమనే కుంభమందు సమరసానందామృతంనింపి వడ్డించితే ముముక్షుశిష్యదేవతానీకం స్థిరమాన సాంజలీపుటముల త్రావి, సంపూర్తినొంది తనవులుమరచి పావనమూర్తులై, మరుపనే- నిమిషములులేక, అనిమిషా, మరామర్త్యా, నిజరామృత దేహులని, ప్రసిద్ధిజెందిరి.

గజేంద్రమోక్షం.

158. సంసారమనే సాగరమందు, దేహి యనేగజ రాజు, మోహమనే-నక్రముచేతజిక్కి-, దీనతజెంది స్రుక్కి-, మొఱబెట్టిన, దయచేతం జూచినవ్వి, గురువనే నారాయణుడు, మహావాక్యమనేచక్రముచేత, మోహమనే, నక్రమును ద్రుంచి,దుర్వాస, మహావస్థబాపిన సుఖిర్మై, సుఖంబుబొంది, సర్వలానందరూపుడాయెను.

సీతాదేవి,

159. నీలమేఘం కొప్పుగా, మెరుపుతీగెలు, మేనిమెరుపుగా, పీతాంబరమనే, పీతాంబరంగట్టి రత్నరుచికంచుకందొడిగి, కాంతి తారాహారములుదాల్చి, కుందనపుమెరుగు, కుంకుమగా ధరించి,మాతాఽండేందు తాటంకములుధరించి, -ప్రణవనాదంనూపుర ధ్వనిగామ్రోయ, లక్ష్యత్రయాంతః పురమందుండే, నిర్వాణసీతాదేవి యీమే యనితెలియవలయును.

రామావతారం.

160. సంశయమనే తాటకిని జంపి, మనన యజ్ఞమునుగావించి - బిందువనే, హరచాపమునుద్రుంచి - ఆనంద సీతను పరిణయించి, శరీరపఙ్క్తి రధునియాజ్ఞను, జాగ్రత్కైకయనుమతిచేత, సంసారవనమున, వతిణింపవచ్చి,

రాగరావణుం డానందదేవినిం గొనిపోవ, వివేకాంజనీ సుతునిచేతం దెలిశి, మోహార్ణవ బంధనంబు గావించి, రాగరావణునిం జంపెను.

మాయాంగనాలక్షణం.

161. ఘోర సంసారమనే, దుకూలం గట్టుకొని, సుఖదుఃఖములనే కుచములమీద, భ్రాంతియనే కంచుకం దొడిగి, మోహమనే మందహాసంచేత, మనుస్సనే, ముఖమందు, రాగరోషములనే, కన్నులు దీర్ఘముగా మెరయ, జాగ్రత్స్వప్న సుషుప్తులు, పదకటి కంఠ భూషణములై యుండ, మూడుగుణములూ, మూడునుల్లుగాగ, నెసగు మాయాంగన - సకల జనులను భ్రమింపజేయును - దీనిని నమ్మరాదు-

పరకాంతా వశ్యం.

162. ఒక పురుషుణ్ని, మరి వొక పురుషుడు, నీవెవ్వరన, నేను, మాయాపురంబుననుండి కాపరంచేస్తు వుండే పురుషుడను- నాకు ముగ్గురు భార్యలు గలరు, వారితో గూడి సంసారం చేయుచుండి, ఒకశిద్ధుడు గనుపడితే। పరకాంతవలచే ఉపాయం నాచేత అడుగబడి, అతవొక మూడు పదార్థాలుగూర్చి అందులో సారంతీశి నాకు యిస్తే, అది తీసుకొని ఆస్త్రీతోగూడితిని, ఆసౌఖ్యంయిట్టిదని చెప్ప శక్యముగాదు - యిదేబహాదురీ.

జనవశ్యము.

163. ఓకమహాత్ముడు ఒక వివేకునిం జూచి నీకుకావలశిన పరమరహస్యమడుగుమనినవిని, దేవ, రాక్షసులూ, లోకములూ, లోకేశులూ- భూపతులూ, భూజనులూ, స్త్రీలు, మొదలుగాగలవారు, వశమయ్యే వశ్యమిమ్మనిన, కరుణించి । ఆనందరసంబోసగి । అనుభవించుమని, మనాదీంద్రియముల సంగతి విడిచి, అంటుముట్టులు సోకకుండుమని, యిచ్చిన గైకోని, సకల జనవశ్యమును పొందినవాడాయెను. ఈవశ్యం అందరికి కావలశియున్నది.

రాజు.

164. ఒకడొకరాజునుంజూచి, నీవు యెవ్వరని యడిగితే, నేను రాజుననేను. అంటే, నీకు ప్రధాని యెవ్వరు, బుద్ధి. నిన్ను కొలిచే శేవకు లెవ్వరు, ఇంద్రియ సమూహము. 'రాజ్యమేది, సంసారం. అంతఃపురమేది, సుషుమ్న సింహాసనమేది, సహస్రారం. నీభార్య యెవరు, ముక్తికాంత. ముఖ్యభోగంమేది, అపరిమితానందం. అయితే నీవు యీపదవి, యెల్లకాలమూ, అనుభవిస్తూ వుండవలశినదని, నిన్ను నేను దీవించినాను, నాదీవెన తప్పదు.

ఇంద్రజాలి - ముచ్చట.

165. ఒకణ్నొకడు జూచి, నీవుయెవరని యడిగితే, ఇంద్రజాలిననేను, అంటే నీవేమేమి యెరుగుదువు, నేను

మెరుగనిది లేదు, రవి మెరుగనిచోటు, కవి మెరిగియున్న ట్టుగా, ఆమాట నాయందు నిజమై యున్నది, అయితే యేమిచేశినావు, మొదలు ప్రణవం, ఆవెనుక, శబ్దములు వేదములు, శాస్త్రములు, వివిధజగమ్ములు, చేశినాను చూడు మనెను. ఈ యింద్రజాలిని నమ్మరాదు.

వైద్యుడు.

166. ఒకణ్ణొకడు చూచి నీవెవరంటే, నేను అఖిల రోగములూ కొంచమైనా సోకకుండా, ఆపదలు పొందకుండా, ఆకలి, దప్పి, సుఖం, దుఃఖం, శోకం, మోహం, లేకుండా, వహ్నినాతా, తత, వషాదికముల చేత, ఇడుముల బడకుండా, మహావాక్య సంజీవనామృతమును త్రావింప నేర్చిన వైద్యుణ్ణి అని అనెను. ఇతడు మనకు అగత్యమైనవాడే.

గురు శిష్యులు.

167. గురువు శిష్యుణ్ణి నీవు చాలా దినములనుంచి వేదాంత శాస్త్రాదులు చదువుచున్నావు పరమాత్మ వైతివా, అంటే- అయ్యా నేనుకాలేదు, అజ్ఞానిని, మూఢుండను. నన్ను రక్షించుమన్ని,నమస్కరించిన, గురుదక్షిణకిందికి దేహ ప్రాణ, మనస్సులు, గొని, వీటినంటకుమని, తిరిగీ వారియొద్దనే దాచినవాడాయను, వాడు దేహప్రాణమనో

తీతుడైయుండెను.

దృగ్దృశ్యములు.

168. గురువు, శిష్యుణ్ని అడిగెను, నీవునన్నుగురువని యేలాగున, కనుక్కొంటివంటే, సూర్య కాంతిచేత, రాత్రి యెట్లాకందునో, దీపప్రభచేత, యిన్నింటినీ, దేని చేతగందునో, కంటిచేత, దాన్ని, దేనిచాత కందునో, బుద్ధిచేత మరిదాన్ని, యికనాకు తెలియదు, తెలిసినవాడె నంటె అదేబోధస్వరూపం - అదేపురుషుడు - అదేనీవు అనెను - వినియానందించెను.

గురుశిష్యుల - రెండోముచ్చట.

169. గురువు, శిష్యుణ్ని, కంటివాస్వామినీ అనెను అనగా, శిష్యుడు కంటినినేను, యేకంటురా, లోకంకంటి, యెట్లారా, లోకమెల్లగాను, శరీరేంద్రియ, ప్రాణజ్ఞాన శూన్యములుగాను, వీటినన్నిటినీ, నేనుగాననే, సచ్చిదానందమయుడనని, కంటి - కంటనని దేనితోటి అంటివి, కనలేను, కనకుంటే, శూన్యమా, కాదు, అదినేనేఅయితే, నాసూటిచేత, అయితేసరిపాయె.

స్నేహితులముచ్చట.

170. వక లోకణ్ని, చూచియున్నాళ్లు యేదేశంపో యితివి, యేరాజును కొలిచితివి, అతిమురిపముచేత,

ముశిముశినవ్వులు, నవ్వుచున్నావు, నేనుసంసారాయాసముచేత వున్నాను, నన్ను నీవుపోయి వచ్చినచోటికి, తీసుకపొమ్మంటే, తనుమనఃప్రాణ బుద్ధులతో బోరాదు, వాటిని విడిచిపోదాము, అదేమార్గం, యిట్లాపోయిన డేరాజును దర్శించ్చాను అతడే ఆశరీరుడు.

బ్రంహ్మోపదేశం.

171. వకగురువును, వకశిష్యుడు, వోగురుమూర్తీ, బ్రంహ్మోపదేశం, చెయ్యుమంటే, వోగురుమూర్తీ, బ్రంహ్మోపదేశం చెయుమాయని, యాచించినవాడే। బ్రంహ్మ నన్ను బ్రంహ్మోపదేశం చేయుమంటే, నీవేబ్రంహ్మావని చెప్పంగా, విన్నవాడే బ్రంహ్మ అనిచెప్పి తెలియకుంట్యే, మరివకతీరుగా చెప్పుతావినుమని, బ్రంహ్మ వస్తువెట్టిదో, తెలియకపోయను, దానితెలుసుకుందామని యత్నంచేశే వాడే బ్రహ్మ, ఆబ్రహ్మ నీవూ, నేను, కానిగురుమూలముగా తెలియవలశినది.

సుఖపుముచ్చట.

172. వంకిణ్నివకడు అడిగేకదా, సమస్తసుఖాల్లోకి, ముఖ్యం అయినసుఖమేమి, అభీష్టసుందరీసంగం, అదివశంకాకపోయితే, దుఃఖమేకదా, అయినా, దానిసంగ్గముమెందాక సుఖమిచ్చును, సురతాంతందాక, ఆపల, అస

హ్యామవును, అలాగంటిసుఖము, యేమిసుఖము, యప్ప
టికీ, వకటేతీరుసుఖము, చిత్సుఖమేననేను, యితరసుఖ
ములన్ని దుఖఃములేను. చకటగాదయచేశి విచారించు
కొండి.

దశావతారములు.

173. పదిపదియేండ్లకు వకొకటేక, అవతారముజరుగు
నూ, యీచొప్పుననూరు యేండ్లలో, పది అవతారములు
జరుగును.

గురుశిష్యులుండవలసిననన్యాయములు.

174. మర్కటకిశోరన్యాయము, మార్జాలకిశో
రన్యాయము, మండూకకిశోరన్యాయము, భ్రమరకీ
టకన్యాయము, యివితప్పితే, అధికముప్పేను.

నిజగురుశిష్యుల ప్రశ్నోత్తరములు.

175. ప్ర॥ భూమిమీది నీళ్లన్ని విడచి మేఘోదకా
నికే, చాతకపు పక్షియే తీరుగానోరు తెరుచుకొనివుం
డునో, ఆతీరుననే అన్నిముచ్చట్లు వినుటమాని, గురుము
ఖోద్ధిత, వాక్యములు వినవలెను. విన్నవి, మననంచెయ్య
వలెను, తదనంతరం, నిజధ్యాసను తెచ్చుకోవలెను.

గురుదక్షిణ.

176. ఉ॥ యేదేది నాశమవునో, యేదేది ఆశాశ్విత
మో, అది నాకు గురుదక్షిణగా యివ్వమా, నాకయితే

పట్టదుగాని, మీవద్దనుంచి విడిపించేటందుకు, అడిగినాను, యిదిగాక భూషణాలు, భిక్షుకుణికి, భిక్షములోవేస్తే, యింద్రపదవి, చేకూరినట్లు, గురుదక్షిణగా, నాశవంత పదార్థమంతా । యిస్తే, నాశనరహిత పదప్రాప్తి అవుతుందీ - కనక, నీదేమిపోయె, యివ్వరాదా.

177. ప్ర॥ స్వామీ, నాశవంతమైన, పదార్థాలు యేవో, వాటినిదెల్యా చెప్పితేవిడవగలను, నన్నుమీవంటివా న్నిగా, చయ్యవలశినదీ, నన్నుఉపేక్షించవద్దు.

178. ఉ॥ శిష్యామనస్సు చంచెలమాని, ఒకటేమనసు తోవిను, మనస్సు చంచెలంమాయనేని, సంధేహ సముద్ర మందు, ముణిగి పోతావుసుమా,

179. ఇనుము అగ్నిచేతకాగి, సంపెటచేతదెబ్బలుబడి పరసవేదితో, జగడించెనా బంగారమవునూ,ఆయినుము, విమలవిమోచనం, కాకపోయనా, కేటుబంగారంఅయి నట్టు, నాశవంతపదార్థం అంతమలంగక,దాన్ని సమూ లముగా, విడచి, శాశ్వత పదార్థాన్ని,గురుతెరిగితివా, ధన్యుడవవ్యేదవు, మాయా, మయమైన ఆశాశ్వితపదా ర్థాలు, యేవంటే తెలిపెదనువినుమని, చెప్పనారంభిం చెనూ.

మాయారూపము.

180. అహం, అనేస్ఫురణ, మేదిగలదో, అదిమాయ, దానికిత్రిగుణాలువుదయించే, గుణములవల్లపంచభూతము లుబుట్టే, వీటివలన దృశ్యాదృశ్యాత్మకమైన, ప్రపంచోత్పత్తి ఆయెనూ, యిదిఅంతామాయయేసుమా, వకటేమాయ యే, రెండుతునకలై, ప్రకృతి! పురుషలాయను, జ్ఞాత, జ్ఞే య, జ్ఞాన, ధ్యాతా, ధ్యేయా, ధ్యాన, సత్తు, చిత్తు, ఆనందం, ఆత్మ, బ్రంహ్మ, స్వరూప, రూపం, అరూపం, జీవుడు, శివుడు, ఈశ్వరుడు విశ్వరూపం విశ్వంభరు..., యివి అన్నిమాయే - సుమా.

మనస్సును ఆడించేది మాయ.

181. బుద్ధియందు వ్యాపించేదిమాయా - అనేకమని యన్నా, ఏకమనియన్నా యీరెండు, మాయ, యేనూ మాయయే, దేహమును, నడిపించునూ, నూయే, శబ్ద మును పలికించును, మాయే, నేత్రాలలోజొచ్చి, దృశ్యా న్ని జూపించును.

మాయను నడిపేది మాయే.

మాయతోటి, మాయే మాట్లాడును.

మాయనుంచే మాయ చలించును.

మాయ, వాయురూపం.

శిష్యుని ప్రశ్న.

182. ప్ర॥ స్వామీ స్వరూప సత్తాచేత, మాయ నడుచునని, వినివుంటిని, అది అబద్ధమా, నిబద్ధేనా, అని అడిగెను.

183. ఉ॥ వోరీ, సత్తా అన్నప్పుడు, అదిన్ని మాయే లేని మాయా స్వరూప సత్తాచేత, నడిచినదంటే, యేమిని బద్ధరా, యీమాట అనేటందుకు, శిగ్గన్నారాదుగా.

184. ప్ర॥ స్వామీ అంత్తా మాయే, అంటిరి మాయా పుట్టనే లేదని, మళ్లీ అంటే, నేను యేమి చెయ్యావలెను.

185. ఉ. వోరీ నీమనస్సుకు. యేదేది అనుభవానికి వచ్చునో, అదెల్లా మాయయేఅని, తెలిసివిడిస్తే, చాలు, సుమా.

సకలం, మాయఅని, చెప్పి, యీమాయ, స్వరూపముతో, లేదని చెప్పితిని, యీ లేదనే, మాటనుకూడ, మాయే, అని తెలుసుకో, మాయకు మాయె కనుపడును, మాయకు మాయే ప్రకాశించును, మాయనుంచే, లాభం గద్దూ, ఆలాభం పరమార్థ స్వరూపపుది, మాయే భవ సముద్రమును దాటించేది, మాయే, జీవుని వుద్ధరించేది, మాయనుంచే, దేవుడును భక్తుడు, మాయనుంచే, తెలిసినవాఁడు విరక్తుఁడు

మాయనుంచే జీవన్ముక్తుడవును.

మాయనుంచే వేదములు, శాస్త్రములు.

మాయనుంచే, నానావుత్పత్తి.

మాయనుంచే మూఢుడవ్వేది, వివేకుడవ్వేది.

మాయే పరమార్థునికి అంజనం.

మాయనుంచే, నిధానం దొరికేది.

మాయనుంచే సావధానస్థితి గుదిరేది.

మాయనుంచే, స్వహితమవును.

మాయనుంచే, భ్రాంతికలిగేది.

మాయనుంచే, ప్రపంచభావన తొలిగేది.

మాయలేకుంటే, జ్ఞానము యెక్కడిది.

మాయే జీవనకళ అనబడును.

సాధకునికి మాయలేక, కార్యము జరగదు.

మాయలేక పరమార్థము దొరకునంటే, యెన్నటికి దొరకదు.

మాయయనగా, యిక్కడ యుక్తాయుక్త విచక్షణగా, అర్థము గ్రహించ వలసినది.

అయుక్తముగా అర్థము చేసుకోగూడదు అని చక్కగా తెలిసేది.

బృహద్వాసిష్ఠోక్తి మాటలు.

186. శరీరమువొకటే, కాని, దీని లోపటవున్న వేలున్ను అనేకాలు, జ్ఞానముఅని,అజ్ఞానముఅని, ఇంద్రియములు అని, విషయములు అని, గుణములు అని, అంతఃకరుణ అని, మనస్సు అని, బుద్ధిఅని, చిత్తము అని, అహంకారమని, వేదములు అని, శాస్త్రములుఅని, యన్నిఅని, వ్రాయుదును, యీశరీరమందు స్వగతభేదములు అనంతములు, వున్నవి, తీశివేశినా, కొదవ మొలుస్తావి, వున్నవాటికి లెక్కలేదు, పోయినవాటికి లెక్కలేదు, వ్రాయ శక్యముకాదు స్వజాతీయ, విజాతీయ, స్వగతశూన్యమైనది, యీబట్టబయలు, యీపరిపూర్ణానికీ, బదులు లేదు, యీ కేవలాత్మకు, శరీరము లేదుగనుక, స్వగత భేదములు యన్నటికిలేవు, యేమిలేని, బట్టబయలులో, యేమిలేక వున్నవారే పరిపూర్ణులు, యీశరీరం, వున్నంతశేపు, కలేకాని, మరివొకటి లేదు అందరూ స్వప్నవస్థచేతనే వున్నారు జాగ్రత అయితేనే కలతోచి జాగ్రతలేకమునువు యీశరీరము యేమిలేదు కనుక వ్యవహారమే లేదు, వ్యవహారమునకు మూలం, యీగుర్తెరిగే, జ్ఞానమేకాని, మరివొకటిలేదు, గుర్తెరిగే జ్ఞానంపుట్టంగానే కలశిద్ధం, యీ కలలోనే, అనేక చిత్రవిచిత్రాలు, వుత్పత్తి అవుతావి, వెంటనే యేమిలేదు, యెంతవారూ కలకంటు

నే వున్నారు, కలరాకమనుష్యు గుర్తెరిగే శరీరము, లేనే లేదు, కనుక మొదలుకొనలేని బయలు తనకుతానే స్వత సిద్ధమై చలించక వున్నది.

ఇతి సంపూర్ణం.

గ్రంథముల రుచిసంగతి.

187. లోకములో - శుద్ధసంసారి ప్రవర్తన, మంత్ర యోగికి రుచింపదు, మంత్రయోగి వర్తన లయయోగి కోరడు లయయోగి ప్రవర్తన హటయోగికి పట్టదు, శుద్ధసంసారి, మొదలైన యీనలుగురి ప్రవర్తన, రాజ యోగికి, పట్టదు.

188. యీతీరుగనే, హరిహరావతారకథా, శ్రవణ కుతూహులులైనవారు, బొబ్బిలికథ, బలువూరి కొండయ్యా కథ, తందాన పదములు మొదలైన, కథలను, విననిశ్చ యించరు,

189. వేదాంతశ్రవణ పరాయణులకు, అవతారాది కథలు రుచింపవు, నాస్తికమును శ్రవణం చేశేవారికి, పైన జెప్పిన నాటియందు, నిరాదరణ సంభవించును, శ్రీ, శివ రామ దీక్షితీయ్యా కరణోత్సాహ, మానసులకు, అవ్వి, యేవీనిని, రుచింప నేరవు.

190. పరిపూర్ణ బోధగల, మహాత్మ్యులు, ఇతరు లను దూషింపరు - దూషింపగా వినరు, అట్లా, దూషిం

చినా, దూషణలువిన్నా, అట్టివారికి యెన్నటికి దరి దొర కదని నమ్మవలశినది.

నిజగురు ద్వాదశ నమస్కారం.

191. శ్రీసమంచిత మవ్యయం పరమ ప్రకాశమగో చరం। భేదవర్జిత మప్రమేయ మనంతమాద్యమ కల్మషం నిర్మలం నిగమాంత మద్వయ మప్రత కర్క్యమభోధకం। పాత్రేవహిమాన సాంతభావ ఏద్గురు పామకం॥ ౧॥ నాదబిందుకళాత్మ కందశ నాదభేద వినోదకం। మంత్ర రాజ విరాజితం నిజమండలాంతర భాసితం। పంచవర్ణమ ఖండ మద్భుత మాదికారణ మచ్యుతం॥ పా॥ హంసచార మఖండ నాదమనేక వర్ణమరూపకం। శబ్దజాలమ యంచ రాచర, జంతు దేహనివాసినం। చక్రరాజ మనాహతో ద్భవమేక వర్ణమతఃపరం। పా॥బుద్ధిరూపమబుద్ధకం త్రిత యైకకూటనివాసినం। నిశ్చలం నిరత ప్రకాశకనిర్మలంనిజ మూలకం। పశ్చిమాంతరఖేలనం నిజశుద్ధసాధ్య వినో చరం॥ పా॥ ౪॥ హృద్గతం విమలం మనోజ్ఞా విభాసితం పరమాణుకం। నీలమధ్యసు నీలసన్నిభమాది బిందు నిజా శంకం। సూక్ష్మకర్ణికవాసి నంజల వహ్నిరూపక మీశ్వ రం॥ పా॥ ౫॥ వ్యోమవద్బహిరం తరస్థితమక్షరం నిఖి లాత్మకం। కేవలం పరిశుద్ధమేక మజన్మహిప్రతి రూపకం। బ్రహ్మతత్వవినిశ్చయం నిరతాను మోక్షమబోధకం॥ పా॥

౬॥ పంచవర్ణశుచివర్ణచిత్ర విశుద్ధతత్త్వవిచారణం।చంద్ర సూర్యచిదాగ్ని మండల మండితంఘనచిన్మయం।చిత్కళా పరిపూర్ణమంతర చిత్సమాధినిరీక్షణం॥ పా॥ ౭॥ పంచ ముద్రసుల క్ష్యదర్శనభావమాత్మ నిరూపణం । విద్యుదా దిధ గద్ఘగిత, రుచివర్ణనోదవి వర్ధనం । చిన్ముఖాంతర వర్తనం సదసద్విలాస మమాయకం॥ పా॥ ౮॥ పంచ పంచహృషీక దేహమనశ్చ తుషట్పరస్పరం । పంచభూ తనకామ షట్కసమీరశబ్ద ముఖేతరం । పంచకోశగుణత్ర యాదిసమస్తధర్మ విలక్షణం॥ పా॥ ౯॥ జన్మకర్మనివా రకం, రుచిపూరకం, భవతారకం । నామరూపవివర్జి తం నిజనాయకం సుఖదాయకం॥ పా॥ ౧౦॥ తప్తకాంచన దివ్యమాన మహాణుమాత్రము రూపకం । చంద్రకాంత ర తారకై, రసముజ్జ్వలం పరమంపదం । నీలనీరద మధ్యమ స్థితవిద్యుదాభ విభాసితం॥ పా॥ ౧౧॥ స్థూలసూక్ష్మస కారణాంతర ఖేలనం పరిపాలనం । విశ్వతైజస ప్రాజ్ఞచే తస మాంతరాత్మనిజాంశకం । సూక్ష్మకనిర్ణక వాసినంజల వహ్నిరూపక మీశ్వరం॥ పా॥ ౧౨॥

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజ కాచార్య శ్రీమచ్ఛం కరాచార్య విరచితం శ్రీగురుపాదుకాస్తోత్ర సమాప్తః॥

1. మనాపుండరీక వరద - హరివిఠేల్
2. రాజారామచంద్ర మహారాజుకీజై

3. నమఃపార్వతీపతే - హరహర మహాదేవ

4. శ్రీమద్భాగవత శ్రీకృష్ణదేశిక పరమగురు మహారాజుకీజై

5. శ్రీమత్ - ఫీల్ఖానా శ్రీశంకరదేశి ప్రభూస్వగురు మహారాజు కీజై

పరాకు తెలుపుట.

6. భక్తాభిమానీ, శ్రీశంకరప్రభూ, యోగీ మహరాజా బహుపరాక్

7. అనాద్యవిద్యా - మాయానిర్మూలన - అద్వ్యంతర హితా బహుపరాక్

8. అశరీరప్రవర్తకా, సకలవేదవేదాంత సారాతీతార్యానుమత సంచరా బహుపరాక్

భజన.

హరశివశంకర భోలానాధ్, పతీతపావన పండరినాథూ.
మనాపుండరీక వరదహరివిఠేల్
శ్రీనిజగురుప్రభూ, మహరాజ కీజై.

అథా.

భక్తజనకృత, నిజగురుస్తవ కీర్తనలు, ప్రారంభః.

శ్రీనిజగురుప్రసన్న.

శ్రీమంతు ఫీల్ఖానా, శ్రీశంకరదేశిక ప్రభుసమర్థ.
శ్రీమదనంత లక్ష్మీసమేత, శ్రీమద్భాగవత
శ్రీకృష్ణదేశిక ప్రభు సమర్థ.

శ్లోకం॥ శ్రీవత్సగోత్ర కలశాంబుధి పూర్ణచంద్రం। శ్రీకృష్ణ పాద కమలామృత పానభృంగం। శ్రీఫీలుఖాన, వంశాంబుధిరేవజాతం। శ్రీశంకరార్య స్వగురుం మనసా స్మరామి॥ (౧)

శ్లోకం॥ వేద వేదాంత పారీణం। భక్తాభీష్ట ఫలప్రదం। సర్వాతీతమనిర్వాచ్యం। శంకరేంద్రంనమామ్యహం॥(౨)

కీర్తన.

నాటరాగం, ఆదితాళం.

పల్లవి.

గణపతినిన్నేనమ్మితి। నమోస్తుతేగణపతినిన్నేనమ్మితి॥

అనుపల్లవి.

గణనాయకా రారా। గౌరికుమారా। ఓ। ఫణిరాజ భూషణ పరిజనపోషణ॥ గణపతినిన్నేనమ్మితి॥

చరణము.

కొనియాడిభాగవత, కృష్ణరాయగురు । డనుపగాజని, ఫిల్ఖానా, శంకరుబ్రోచే ॥ గణపతీ ॥ నమోస్తుతే. (౧)

గాౘ్రాజు, హరిరావు కొమారుడు, లక్ష్మీపతి దాస్, స్వచ్ఛప్రకాశానందు, దేశపాండ్యా, పాషన్నపేటు, తాలూకే, టేకుమహాల్, జిలేమెదకు ॥ గారికృతం ॥

శ్లోకం ॥ సచ్చిత్సుఖమాత్మానం । శ్రీమచ్ఛంకరదేశికం । ప్రణమ్యశిరసానిత్యం । హృజ్ఞానధ్వాంతదీపినం ॥ (3)

శ్లోకం ॥ అఖండసచ్చిదానంద । మద్వైతామృతసాగరం । నమామిచిన్మయాతీతం। శంకరార్యంసదాహృది॥ (౪)

౧. కీర్తన.

కమాచిరాగం, ఆదితాళం,

పల్లవి.

వందనము గురురాయ స్వామిణా, బృందమందిరా ॥ వం॥

అనుపల్లవి.

మందహాస సనంద మునిజన । బృందపూజిత యిందు వదనా ॥ వందనము ॥

చరణములు.

తల్లిదండ్రివి దాతవీవని । తగనునమ్మితినీ । యుల్లమున
రంజిల్లమీపద । పల్లవంబులుమదిలోనమ్మిక ॥ వంద ॥ (౧)

సారెసారెకు మిమ్ముజేరితి । దారిజూపగదే । వారివీ
రినిజేరిమదివే । సారిమీదరిజేర్కుంటిని ॥ వంద ॥ (౨)

కరుణజేసియు మమ్ము బ్రోవుమి । కంబు కంధరా ।
శరణుమీకని నమ్మినాడను । వరులగోరనీ । వసుమతిలో
న ॥ వందనము గురురాయ ॥ (3)

భాగవత, శ్రీకృష్ణ దేశుకు । భావమును నమ్మి । యీ
మహిని పరిపూర్ణ బోధను, బాగుగను మదినుంచుమీ
కిదె ॥ వందనముగురు ॥ (౪)

ప్రేమ కర్నాంపల్లినగర । స్వామి శంకరా । నామది
నివదలించుసంశయ । మేమరకనూనీమచరితా ॥ వం ॥ (౫)

శ్రీసద్గురు మహారాజుకీజై.

ఉ॥ శ్రీవత్సాంకిత గోత్రసాగర మహాంభోరాశి సం
జాత । దుర్వత్సా నూన సదా నిరంజన. కళా చిన్మాత్ర
వైదేహా । భాస్వచ్ఛా నాత్మ పరాత్మ రూప నరసింహా
ఖ్యా సర్వామాంబి । కస్వచ్ఛా గర్భ సుమౌక్తికం వర
గురుం శ్రీశంకరార్యం భజే ॥ (౧)

ఉ॥ రజితాద్రిన్ ప్రమథాదులన్ నగసుతన్ రాకేం
దునిన్ నందినిన్ । గజతుండా ననుబాశి భక్తులకటాక్షిం
చంగ వేబూనియూ । నిజసామర్థ్యము జూప వేడుకను తా
బుట్టెన్ ధరన్ శంకరుం । డజుడౌ శంకరరాయ దేశికులు
యూర్తారక్షణోద్యుక్తుడై ॥ (౨)

౨. కీ ర్త న.

రేగు పిరాగం, ఆదితాళం.

ప ల్ల వి.

శ్రీమాన్, భాగావతకృష్ణరాజా । యోగీంద్రుసభలో,
ప్రేమాతో శివ్యటి స మాజా । మతిభ క్తిచతుర్విధ సేమా,
శుశ్రూపలుఘన సాంబ్రాజ్యామా, దేశి కేంద్ర స్వామికే,
చెల్లు నిహాపరపూజా ॥

అ ను ప ల్ల వి

శ్రీమాన్ నారాయణుడు ముస్సిమాహా సియ్యమూ
ర్తిని, భూమి ప్రార్థించాగ పామార నరులకొరకై ॥
యూ్యానుహిాసి । భాగవత కృష్ణగురు, స్వామియసి ॥ కొని
యూడగ జననంబై మనుజులగని, ప్రేమమీర పరిపూర్ణ
బోధయును । సీమములో డుత నెరుక దెలిపి । నిష్కాముడ

వని ఫీల్డాన, శంకర శ్రీమంత్తునకా, నామమునిలిపెను॥ శ్రీ
మార్గ భాగవతకృష్ణరాజా ॥ (౧)

భూసురోత్తములుగూడి బాగా। చనుదెంచుచు నిగ
మాభ్యాసా, కోటూలు సాభగాగా। గురుదరిశించగవన,
వాసూలందారు జేరిరాగా। అతి ముదముతో పరమో।
ల్లాసూలై జనులుండగ మరివేగా॥ దేశికేంద్రుడు ప్రముదు
సిం। పన్యాసాసాక్షీనుగాగా। దాసా దాసూలు భజనలు
జేశి డాసీ। కైసాచీ। శ్రీసద్గురు పదములపై, సేచ్ఛ॥
మిప్రణల్లిక్కృతార్థులజేశి, భవాంబుధి। రాశినిదేల్చి। నిరా
సగ భవదుప, దేశములిమ్మని। దోసిలొగ్గి వినుతించి। భ
జించిరి। స్సాస్సరిగపధని, స్వరమలరింపుచు॥శ్రీమార్గ॥(౨)

మోదమందాగ సుజనులవారూ, దీరాగ। సద్గురు।
పాదాబ్జములకుమ్రొక్కేవారూ। దక్షిణతాంబూల ఫ।
లాదూలా, గురున కంపించేరూ। యిరువంకల జేరుక,
సాధూల్వింఝామరలూ వీచేరూ॥ భేదాభేదా మనుచు
వా,గ్వాదాములాడుకొనుచు। మోదామూతోడఆవలిచే,
దో। రాదేయ్యు। సద్గురుబోధలకూ॥ ముదమందుచుమా
యోపాధులకూ॥ బడలేమనివేడుచు। సాధకము మనో
వ్యాధి యనుచు గురు। నాధునికరుణ। పయోధిమునుం
గుచు। తొత్తరికిటధిం। తఝాం, ఝుణుతయని॥శ్రీమార్గ॥ ౩

మనా పుండరీక వరద హారి విఠేల్.

ఉ॥ గోల్కొండాఖ్య పురంబు వీడు పురినైయె గోవేల నాంపల్లినై। లీలామానవ దేహులైపరమనిత్యానందసమ్మో దులై । శ్రీలాలిత్య సదా నిరంజన సమాధి స్థాణులై కృష్ణ సద్గురు । లీలోన్మిత శంకరార్యులను భక్తిన్ గొల్తు నెల్లప్పుడున్ ॥ (3)

ఉ॥ సదసత్సంగతి నామరూపగుణ దృశ్యంబైనవిశ్వం బుగుం । మద మోహాదిక కోర్కెల్ తామస రజస్సత్వా దులన్ ద్రుంచి తా । విదులై బ్రహ్మ పథస్థులై ఖలుజనా జాతాఘనారణ్య । నిదహాలో శంకర దేశికేంద్రు చర ణంబుల్ గొల్చెదన్ భక్తిచే ॥ (౪)

3. కీర్తన.

భైరవి రాగం, ఆటతాళం.

పల్లవి.

శ్రీమంతులైనట్టి శ్రీశంకర ప్రభు శేవజేతమురారే । ఓ చెలులారా ॥

అనుపల్లవి.

కామించి వారిని గన్నట్టి తలిదండ్రు । లేమి నోములు నోచిరో । ఓచెలులారా ॥ (౧)

చరణము.

రమణీయ్యస్వాంతమై, రాజిల్లు బ్రహ్మము । సమక్రియ బోధింతురే । సద్భక్తులకూ ॥ శ్రీమంతు ॥ (౨)

మూలాము లేని గుర్తెరిగే శరీరాము । జోలి విడిపింతూరటే । ఓచెలులారా ॥ శ్రీమంతు ॥ (3)

శ్రీభాగవత కృష్ణ ప్రభు పీఠనివాస । శంకారమంత్రి స్వామే । ఓచెలులారా ॥ శ్రీమంతు ॥ (౪)

సంగీతావిపరమ, సత్కాలక్షేపణ । సంగాఖ్యదాసూడు । సలుపుచున్నాడాట ॥ శ్రీమంతులైనట్టి॥ (౫)

నమః పార్వతీపతే హరహరమహాదేవ.

ఉ॥ ఆనందాంబుధి పూర్ణ చిన్మయ ప్రకాశా నంద సమ్మోద స । న్మానా మాన వివర్జనిత్య నిరపేక్షావస్తు సంశోధ.। భిన్నా భిన్నాత్మక సత్యసంధి పరతత్వాభాసులై వెల్గుఫీ । జ్ఞానా శంకరదేశికేంద్రు చరణంబుల్, గొల్తు నిష్టార్థికిన్ ॥ (౬)

ఉ॥ భక్తుల కల్పవృక్షమయి భాసిలు చుండిసుబోధచేత యా । భక్తులు ముక్తులౌగతిని బాగుగ సత్కరుణించి జ్ఞాన వీ । రక్తినొసంగి నిశ్చయ మనస్సులచే తమ రూపమిచ్చుస! న్ముక్తశిరోమణీ ప్రభుల సారెకుగొల్చెద శంకరార్యులన్ ॥ (౭)

౪. కీర్తన.

బేగడరాగం, ఝంపతాళం.

పల్లవి.

రామ, కృష్ణ, శంకర, జయరాజసేవితే। ఆదిమధ్యాంతరహిత అచలధీమతే॥ (౧)

అనుపల్లవి.

జన్మమరణ కర్మరహిత జానకీపతే। ధర్మమర్మనిర్మలాత్మ ధాతసన్మతే॥ రామకృష్ణ॥ (౨)

రాధరుక్మిణీసమేత బోధరూపతే। మాధవ శ్రీకృష్ణదేవ మద్గురూనతే॥ రామకృష్ణ॥ (౩)

గంగగిరిజసహిత ప్రమథగణసుపూజితే, సువిమలాత్మ సుందరాంగ సుగుణభూషితే॥ రామకృష్ణ॥ (౪)

భాగవతశ్రీకృష్ణ మూర్తిబోధజీవితే। ఫీలుఖాన శంకరప్రభురాజయోగితే॥ రామకృష్ణ॥ (౫)

శ్రీసద్గురు మహారాజుకీ జై.

ఉ॥ దృగదృశ్యాత్మక సాక్షియయ్యు దృశువై దృశ్యంబునై దృష్టియై। లోకంబైనవి గాకయై యొకటియై లోకాత్ముఁడై లోపమై। యేకానేకము లై యథేచ్ఛరతు

స్త్రై యేకాంతుఁడై పూర్ణుఁడై । రాకాపోక చిదాత్మ
శంకరగురుం । రంజిల్లుచుఁ గొల్చెదన్ ॥ (౬)

ఉ॥ శంకర దేశికేంద్ర చరణంబులు గొల్చెటి భక్త
శ్రేణిలో । గొంకుచునున్న శ్వానముఖ కూతలు గావున
దప్పు లున్న నా । వంక కృపా ద్యఁదృష్టి నిడి వాక్కున
యష్టకపద్యముల్ మదిన్ । జంక్కకస్తోత్రరూపమున ధ్యా
నము సేయుఁడు శంకరార్యులన్ ॥ (౭)

కం॥ అష్టకపద్యము లెప్పుడు । నిష్టతొ పఠియింపముu
క్తి నిలయము వేగన్ । యిష్టమున శంకరార్యులు । స్పష్టంబుగ
నొసగగలరు సత్యమునుమిన్నా ॥ (౮)

శంభుని వీరదాస కృత్యం.

౫. కీర్తన.

శంకరాభరణరాగము. ఆదితాళం.

పల్లవి.

విన్నందుకు కనులగన్నందుకూ ॥ మిమ్మూ ॥

అనుపల్లవి.

యెన్నోవిధమూలనైన । సన్మూనతిజేతుమీకు । నన్నాద
రించెవార, లున్నారవేరె యాఘను. ॥

చరణములు.

భూసూర శ్రేష్ఠులయ్యా, వాశీకెక్కినవారు । ఆశించి
యున్నయట్టి వాసూలబ్రోచేరనుచు ॥ విన్నందుకు ॥ (౧)

కృష్ణాయోగీంద్రులాకా । భీష్టామెచ్చియు మంమ్మూ।
శిష్టూలజేశేకోరకు । సృష్టీజేశేరిమిమ్మూ ॥ విన్నందుకు॥ (౨)

యోగాసాధానమాకు । వేగిరముగనుదెల్పి । ఆగామి
కృతములెల్ల । పోగొట్టేవారలనుచూ ॥విన్నందుకు॥ (౩)

మాయాను వదులాగొట్టి । మీయాజ్ఞ, పైనాపెట్టి ।
చేయాకానట్టిక్రియలో । చారానివ్వారాటనుచూ॥విం॥(౪)

మందాబుద్ధూలచేతా, యిందాకవుంటినైతె । పొం
దూగమిమ్ముజూడ । సందేహామొదిలెనాకు॥వింన్నం॥ (౫)

వాశీగ నాంపల్లి, వాసూలైభక్తులానూ । పోషించు
చున్నారనుచు చూచితినేడుమిమ్ము ॥ విన్నంధుకు ॥ (౬)

శంకాలేకయిూ, ధరలో, వంకాత్రోవాలునడచే । సం
కరా జనశీఘ్రాకై । శంకారులైనారనుచు ॥ విన్నం ॥ (౭)

వీరాదాసూడుమిమ్ము । వేమారకెపుడుఁదలచ । ధారా
శమైననీతి । దయజేశినారనుచు ॥ విన్నందుకు ॥ (౮)

మహాలమల్ల వేంకటరామారెడ్డి సమస్థాన్
వనపర్తి, దేశముఖుగారి కృతం.

మ॥ కలుష వ్రాతమడంచి భూరి మదనాగ వ్యూహ
ముం ద్రుంచినా। తలపై శ్రీకరముంచి [illegible]దద్వం
ద్వముఁ జేర్చిభా। సిలగా నా[illegible]ల్లోన [illegible] ముపదే
శించం గృతార్థుండనై । తి[illegible]స్వ[illegible]ంకర దేశిక[illegible]న్వయమ
ణీ దీనార్థిచింతామణి ॥ (౧)

మ॥ పరముక్త ప్రమదా[illegible]దర్పణము పాప ధ్వాంత
సంఘాతభా। స్కర బింబంబో [illegible]తరీక్షు లసదబ్జద్వేషి
వృత్తంబుత్వ। త్కరకంజోద్భవ [illegible] త
జోతిరూపంబుమీ। చరణాంభోజ నఖంబు శంకర కృ
తీ స్వాంతంబునఁ దల్చెదఁ ॥ (౨)

మ॥ తలపఁ దేశికశంకరాఖ్య - తలిదండ్రుల్ పుత్రు
లుఁ మిత్రులుఁ। గల రబ్జాత్ములు జన్మ జన్మమున దుః
ఖంబుల్ నివారింతురే। యెలమిఁ దన్నెరుగంగఁ జేసెడి గు
రుం డీవబ్బగా నీవనా। దులు దీరెఁగద నీవె నే నైతి
నా। దుష్కర్మముల్ బాశెగా ॥ (3)

చ॥ జపతపముల్ సమాధియును సాంఖ్యవనాటిమరు
న్నిరోధముల్। చపలమతిం వచించకనె శైలము లెక్క

క తీర్థయాత్రలం। దపరిమితప్రయాసములనందక మీరలు
దెల్పుమంత్రమే। శ్వపచుడు బల్కినంతటనె శంకరదేశిక
మోక్షమబ్బదే ॥ (౪)

శ్రీశంకరదేశిక ప్రభుమహారాజు కీజై

౬. కీ ర్త న.

కల్యాణిరాగం, ఆదితాళం.

ప ల్ల వి.

ఎందుకుసంశయ। మొదవెనుసీమది। ముందుగపరిపూ
ర్ణమున్నదె మనసా ॥ ఎందుకుసంశయ ॥

అ ను ప ల్ల వి.

సారరహితసం, సారముననుబడి। దారిదెలియకను త
త్తరపడియద ॥ వెందుకుసంశయ ॥ (౧)

నాది నీది యని। వాదము శాయక।పాదుగ నిలచిన
బ్రహ్మము గనకను ॥ ఎందుకుసంశయ ॥ (౨)

సాధనరహిత ఉపాధిదెలిపెగురు। పాదయుగళములు
భక్తితోనమ్మక ॥ ఎందుకుసంశయ ॥ (౩)

ప్రేమమీర శ్రీ శంకర ప్రభు పద। నేమము దప్పక।
ధ్యానమువిడచెద ॥ వెందుకుసంశయ ॥ (౪)

మనాపుండరీక వరద హరి విఠేల్.

సీ॥ ఆచార్యులే దైవమని ఘంటికాయుక్త కాంచన భే
రి వేయించగలను। నగురోరధికమంచు నగరి వీధులలోన
డిండిమ ధ్వనుల సాటించ గలను। వరుసన దేశికా త్పర
మంచు వ్రాయించి కంచు కంభంబు పాతించగలను। శ్రీ
గురువర్యులే చిద్రూపమై రంచు శివునితోనైన భాషించగ
లను। సూచిక నిషిద్ధబోధక పాచకాది। దేశికులలోనకా
రణదేశికేంద్రుడని। వచించెద మజ్జన్మ హరుని హరిని।
హరునిబోలెడి శ్రీశంకరార్యగురునీ॥ (౧)

సీ॥ యుష్మ త్పదక్షాళనోత్కృష్ట తీర్థమెవ్వడు గ్రో
లు వాడెపో భవహరుండు। మీప్రసాదంబు యే మేటి
సేవించునో వాడెపో కలుష నివారకుండు। తావక పద
సేవ తాసల్పు నెవ్వడో వాడె ముక్త్యంగన వల్లభుండు।
భవ దుపదేశంబు భావించు నెవ్వడో వాడెపో సుజ్ఞాన
వర్ధనుండు। త్వత్ప్రతీక వరధ్యాన పరుడెవండో। వా
డె సారూప్య పదవిని దాసుడౌను। ధైర్య జితహార్య
వేదాంత తత్వధుర్య। శరధి గాంభీర్య శంకరాచార్య
వర్యా॥ (౨)

ఉ॥ వేమరు కామితార్థములు వేల్పుల ధేను వొసం
గునింకచిం। తామణి చింతితేష్టమును దానొనగూర్చు
ను కల్పితార్థముల్ కాలముకిచ్చుకల్పకము। కామిత,

చింతిత కల్పితేతరో । ద్దామ పరంపద ప్రదము । తావక
మంత్రము శంకరాగ్రణీ ॥ (౯)

గీ॥ హృదయపంకేజపరిమళంబిడిదలంప । మానసస్థంభ
మణిదీప మాలికయును । చిత్తవర్పణ తేజంబు చెన్ను
మీర । శంకరాచార్య మీమంత్ర సారమరయ॥ (౧)

కం॥ శంకరసమకైవల్యావ । శంకరసాష్టాంగ యోగ
శంకరభవనా । శంకరవాది భయంకర । శంకరగురురాజ
ప్రణవ ఝూంకరణపితా ॥ (౨)

మంగోలు కృష్ణదాసు కృతం.

౭. కీర్తన.

కరహరప్రియరాగం, ఆదితాళం.

పల్లవి.

నాంపల్లి పుర విహార । నయగుణా ధీరా ॥

అనుపల్లవి,

అచల సులోచన అమితవిమల సుఖ । సుచరిత వందన
సుందర రూపా ॥ నాంపల్లి పురవిహారి ॥

చరణము.

కరుణాకటాక్ష శూరా । కలుషా సంహారా ।దీనద
యాకర దివ్యపురుషనుత । భానుతేజముఖ భవ్యసుచరితా ॥
నాంపల్లి పురవిహార ॥ (౧)

పరిపూర్ణమిదిగో యిదిగో। పాటించి కనుమిదీ। యనుచు శీఘ్రముగ వినజేశియు నా। కనుల జూపి ననుకడతేర్చిన స్రా॥ నాంపల్లిపురవిహార॥ (౨)

ఎంతకాలో పొందువిడచి। మెరుగూ నిజగురువునూ। వరమిచ్చెను వినువసుధలోపలను। పరమపథంబుకు ఘాటని తెల్పిన॥ నాంపల్లిపురవిహార॥ (3)

శ్రీభాగవతుల కృష్ణ। సేవాధురీణుడౌ। ఆగమనిగమములాదిగజూచియు। లోగలమర్మము బాగుగదెలిశిన॥ నాంపల్లిపురవిహార॥ (౪)

శ్రీల్లానా శంకరేంద్రా। పరిపూర్ణచంద్రా। హరహరి బ్రహ్మ సురాసుర తక్షక। వరులైనను మిము వశమె నుతింపగ॥ నాంపల్లిపురవిహార॥ (౫)

మలిగోలు కృష్ణదాసు మమతాతో మిమ్మెలా। చూచి శేవబహుసుందరతరముగ। జేశితె జన్మము। ఆశబాశెనట। నాంపల్లిపురవిహారా నయగుణ ధీరా॥ (౬)

ఈ, వహాబ్ అజీటన్ సా,

ఆరో రెజిమెంటు సేనాధిపతి కృతం.

సీ॥ అష్టాంగయోగంబులిష్టంబుగాసల్పి। కమఠముఖాసన క్రమమొనర్చి। యక్షిద్వయము నాశికాగ్రంబునందుంచి। ఘట్టిగాపవనునిగట్టివైచి। పంచేంద్రియోన్మద భంజనం

బొనరించి। దేహాహామనునది దీశివేశి। పరవస్తువనుచిత్త
భవనంబులో నిల్పి। ముక్తి మృగాక్షిపై మోహముంచి॥
బ్రహ్మపదవైభవావలంబన వినోద। రతిసుఖానంద పరవశ
స్తితివహించి। వెలయుమిమ్ముల గనుగొంటి। వేడ్క మీా
ర। పరిజనశరణ్య। శంకరగురువరేణ్యా॥ (3)

గీ॥ పరమ వేదాంత భూమికాంత రజతైక। సహిత
సాద్వైతచిన్మహానిధినిగత। కజ్జలుండైయ్యగని మాకుగలు
గజేశి। తరుదుగాదట శంకరాచార్యవర్యా॥ (౪)

మ॥ అలరన్ శంకర దేశికేంద్ర భవదీయాస్యేందు
బింబంబునన్। భళిరే వేద పటీం ద్రుమంబు బొడమెన్
పంచాక్షరీబీ। జలవ వ్యాజమున న్విరాజితమహా శాఖా
చయప్రాప్తమై। విలసత్పల్లవదీప్తమై మృదుపదోద్వర్తిం జ
గద్వ్యాప్తమై॥ (౫)

మ॥ కలుషధ్వాంత నికృంతనార్క శర సంఘాతంబు
మృత్యుగ్రహా। ద్రిల సజ్జంభవ పక్షిశుంభ దశ నిశ్రేష్టంబు
జన్మవ్రజా। జ్వలదంభోనిధి కుంభ సంభవ సహస్రంబున్
కృతాంతంబు భృ। త్కులజంఘాపవనంబు శంకర గురు
స్తోత్రంబు చిత్రంబిలన్॥ (౬)

౭. కీర్తన.

పున్నాగరాగం, ఆదితాళం.

పల్లవి.

గురువుకన్నా గొప్పదేదిరా। నాతండ్రి వినరా గురువుకన్నా గొప్పదేదిరా॥

అనుపల్లవి.

గురువుకన్నా గొప్పదేది గుణరహిత పరమా తత్వాధరుడపూ నీవాని పిలచి। దయతో పరిపూర్ణముసు దెలిపే॥ గురువు కన్నా గొప్పదేదిరా॥

చరణములు.

ఎఱుకయందూ పుట్టిగిట్టే నరులు। యా వానరులూ గిరులూ। సురలు హరికరి నికరములన్నియు సాటిగానివి లేనివె యనెటి॥ గురువుకన్నా॥ (౧)

సాధనాలన్నియు పెక్కూ బాధయోగామూలని తెలశీ బోధజేశెర। క్షణము నందే। పూర్ణ బ్రహ్మామూ జూపించే॥ గురువుకన్నా॥ (౨)

ఇట్టి నిజగురు సాంప్రదాయము। బట్టి దీని గుట్టుదెలియక। వట్టి కూతా లన్నీ గూశే। వానరులా జేరకుమనియే॥ గురువుకన్నా॥ (3)

శ్రీమద్భాగావతులా కృష్ణా। యోగి శ్రీగురుసార్వభౌ

మూ । జేరి శేవించీ మించీయూ । శ్రీశంకారా మూర్తి
స్త్రైనా ॥ గురువుకన్నా ॥ (౮)

గంగిశెట్టీ వంశామందు ఘనుల పాదా ధూళి వీడే ।
ననుచు లక్ష్మీనారాయణా । దాసును కరుణ నేలీనా ।
గురువుకన్నా గొప్పదేదిరా ॥ (౫)

చ॥ నలువబిలంబునం బ్రణవనాదముఘంటలతీరు మ్రోయగా । తలపునసాక్షి ముక్తివనితామణిగాంచి కళాస్ప్రశంబులం । సలపగరంగి బిందు వటుజారగ పైరతిజేశి హాయిగా । వలపు నడంచి సౌఖ్యరసవారధి మునిగితి శంకరాగ్రణీ ॥ (౯)

మ॥ మాయం దాటివశించి యాసనమునన్ మైనిక్కి దృఙ్మధ్యమం । దాయాసంబునదృష్టినిల్పి ఘనసాహస్రారమందచర్చనో । పాయాళిన్నిము దల్చికుండలిని లేపన్ యీజగంబెల్లవె । ల్గాయం ఖేచరిగా నెరింగితి గదయ్యా శంకరగ్రామణీ ॥ (౬)

ఉ॥ శంకరుడే ధరాస్థలిని శంకర దేశికుడైజనించి నా । శంకలుదీర్చి తాపతతిశాంతి యొనర్చి పునర్భవాదిహృ । త్సంకటముల్ హరించి శ్రుతిసార సుమంత్ర రహస్యమంతయున్ । వేంకటస్వామిరెడ్డి యిటు వేగమె రమ్మని యాన తిచ్చిరా ॥ (౧౦)

కం॥ ధన్యుఁడ నైతిని మోక్షవ। దాన్యుఁడవీవైతి విట్టి దాతలుగలరే। మాన్యులలో మాన్యుఁడవీ। వన్య ద్విజువీవె శంకరార్య వరేణ్యా॥ (3)

మ॥ భవసక్తామరులం విముక్తభవముల్ ప్రార్థించగా నిత్తురే। నవముక్తిం మహదీష్ట సంపదలుయానాక ద్రుమం బిచ్చుగా। కవనిం నింబమహీరుహం బొసగునే యాచించ మోక్షప్రదుం। డవునీవేగద శంకరార్య భవశుండాకౌఘ కంఠీరవా॥ (౭)

మాడిరాజు సూర్యరావు గారి కృతం.

౯. కీర్తన. (భక్తి.)

హిందుస్తాని రాగం, ఆదితాళం.

పల్లవి.

గురురాజ్ సభాకర్వాకే ముఝెబుల్ వాయా, యెక్ పలక్మేదిల్ సంఝాయా॥

అనుపల్లవి.

తబ్ నమస్కార్ కర్నేకూదిల్మే ఆయా। క్యాకహుం శిఫత్ గురురాయా॥

చరణము.

ఎక్ • సపట్ ఝుపట్ మే। ఆ శౌకూతో డ్వాయా। జెబ్ చరనఖాక్, రసపాయా॥ యేహైసో గుర్వాకీమాయా।

సబ్ జహాన్ వృశీమే సమాయా ॥ సబ్ జహాన్ వృశీమేసమా యాహై ॥ ఎక్ పలక్మేదిల్ సంఝాయా ॥ గురు ॥ (౧)

అవుర్ సాధుసంతుసబ్ అమీరుఫకీరుఆయా । దర్ బార్ ఖాసుకహెలాయా । జబ్ గురురాజు మహారాజునె కుఫ్ ఫర్మాయా । స్వాంఅమోల్ బోలీసబ్ జెణసుణ ఖుషు పాయా ॥ యే అజబ్ గారు కీజాయా । శ్రీకృష్ణ గురూకే సాయా, శ్రీకృష్ణగురూకేసాయాహై । ఏక్ పలక్మేదిల్ సం ఝాయా ॥ గురురాజ్ ॥ (౨)

మిల్ ఫీల్ ఖాన శంకర్ సే ఆబుతూభాయియా । నహీ సానిహైజెగుమేవుణ కేకోయియా । అవుర్ కపట్ కుటిలనే యిస్కీ అంతునపాయియా । జెబ్ దర్శణనుహ్వా తెహీ నా మరూపమిటుజాయియా । వహావ్వాజీ దేఖోభాయియా । హే సూర్యదాస్నేపాయియా । యేసూర్యదాస్నేపాయాహై । ఏక్ పలక్మేదిల్సంఝాయా ॥ గురు ॥ (౩)

శ్రీశంకర దేశిక ప్రభూ మహారాజుకీ జై.

శా॥ శ్రీక్షానాన్వయదుగ్ధవార్ధిశశీ । పెంపొంద మద్దీ ప్తిరే । ఖలాదోచకరప్రభల్లనక పంకధ్వాంతముంబాపె నా । బల్ ఖేదంబులడంచె పాదరజమే భావింప నన్యంబు చాల్ । చాల్ ఖాడేందు సద్బుజ్జీభంబులెమదిణ్ సంధిం తు శ్రీశంకర్హా ॥ (౧)

శా॥ శ్రీనాధుండు నిజ ప్రభావమెరుకం జేయంగ దా వచ్చి ఫీ। ల్ఖానాశంకరరావు రూపుడయి। రంగ్గత్యుష్ణగుర్వాస్సుజ। శ్రీవాక్యంబెరిగించె దద్గురుకృపా శ్రీచేతసుజ్ఞానముల్ బూనెన్ వేంకట రామదాస వరుడొప్పార్ మూలమల్లాఖ్యుడై. (౭)

మధుర కవిదాస్ పురవు జోజఫ్ వెంగు
అజీటన్ సా॰ (౫) దవపల్టన్ అనగా
రిజిమెంట్ పైదల్ సేనాధిపతి సమస్తార్
వనపర్తి - కృతం పంచరత్నసీసపద్యములు.

సీ॥ శ్రీరమాపతి పాద సేవాసమాసక్త చిత్తుడై విబుధ సం సేవ్యుడగుచు। శమదమాదులు నిత్యమమలబుద్ధిని జేసి స్రక్చందనాదులసడలవిడచి। యమనియమాసనా ద్యష్టాంగ యోగముల్ నిరతంబు మనమున నిగుడజేసి। సాంఖ్య తారకయోగశాస్త్రముల్ దిలకించి తత్వసంసిద్ధిచే ధన్యుడగుచు। నలరు శ్రీఫీలుఖానాఖ్య కలతవంశ జలధి పూర్ణిమ చంద్రుసంస్తవమొనర్ప। వశమెయందరు కవివరుల్ విశదఫణితి। రమ్యగుణ తంత్రి శంకర రాయమంత్రి॥ (౮)

సీ॥ బాదరాయణు డెంచ వేదంబులకు నెల్ల చతురానను డౌ సర్వ శాస్త్రములకు। వాక్యార్థ మొనరింప వరగౌతమాఖ్యుడే పారమార్థిక బోధ నారదుండే। వరకృపాగు

ణమున గరుడ తురంగుడే నీతిచే సుర గురుఖ్యాతిపరుడె। సత్యసంగతి హరిశ్చంద్ర క్షితీశుడే సత్ప్రాంతి గుణమున చక్రాసముండె। యనుచు బుధవర్యుల హరహా మాత్మగుణము। లభినుతింపగ వెలశితివవనిలోన। శరధిగాంభీర్యగాంగేయశైలధైర్య। రమ్యగుణ ధుర్య శంకరరాయవర్యా॥ (౫)

సీ॥ శుద్ధసత్వ నిరూఢి శోభిల్లెనే ధీరు డురుతర హరిభక్తిపరత దనరి। కృపారారి షడ్వర్గ వారాసినే పుణ్యుడమల విజ్ఞానోపమునను దాటె। నఖిలాగమములెల్లనిర్ణయింపగజాలెనే ధన్యుడస్తోక మేధకలన। చక్రి సద్గుణకథాశ్రవణంబున నెకాల మే। మేటి యనుదిన మెనయబుచ్చె। నట్టిసద్గజ శాలాధికార విభవు। డైనయామేటినెన్నమాక రుదెయండ్రు। శరధిగాంభీర్య గాంగేయ శైల ధైర్యరమ్య గుణ ధుర్యశంకరరాయ వర్యా॥ (౬)

సీ॥ తనలసద్విద్వదుషి తనకీర్తిచందాన సర్వజ్ఞమౌళిభూషణముగాగ। తనవిస్ఫురన్నీతి తనకీర్తిచందానవిబుధలోకాక్రాంతి విస్తరిల్ల। తనవచోనిచయంబు తనకీర్తి చందానకలశాబ్ధిస్ఫూర్తినై ఖరిని దెగడ। తనధైర్యగరిమంబు తనకీర్తి చందాన కైలాస హిమశైల గరిమ లణప। వెలశె నీతనిసద్గుణకలనమెంచ। దరమె మాకనికవివరుల్ నిరతమండ్రు। శరధిగాంభీర్య గాంగేయశైల ధైర్య। రమ్యగుణ ధుర్య శం

కర రాయవర్యా ॥ (౭)

సీ॥ వసుధీవరుడర్ధి భూసురామరశాఖి యనదగి జగతి
పై ఘనతకెక్కె । యేయార్య పరివృఢుండా యతమార్గ
ణ జనసౌలభేయిన్నైమె చెలువుగాంచె । యేసుధృక్ప్రవరుం
డు భాసమాన మహీశ సభలలో బహుమతుల్ విభవ
మొందె । యే మహోద్గుణ పూర్ణుఁడె సమాన సుజ్ఞాన
పూర్తిచే పరహితబుద్ధిగనియె ॥ అట్టి శ్రీఫీలుఖానాభి దా
న్వయమున । బుట్టి నరశింహ్మరాయ సత్పుత్రుడనగ । వెల
యు మిమ్మెంచదరమే యావేధకైన । రమ్యగుణ సాంద్ర
శంకర రాయ చంద్రా ॥ (౮)

సీ॥ వరచిత్రభాను సంవత్సరంబున పుష్యశుక్ల పంచమి
తిధి శుభాగమతిని । రచియించె పంచ సద్రత్న సీసంబులు
వరపీలుఖాన సద్వంశుడైన। శంకరాచార్యుల కంకితంబుగ
వచశ్ప్రౌఢీనభ్యుదయభివృద్ధిగనగ । సద్యేవసంతాన సంతతి
ప్రవరుడౌ మధురసత్కవి జగన్మండలమున । తనదువైదుషి
కవివరుల్ వినుతిశేయ । మహిత శ్రీపతిపాదాబ్జ హితచి
త్త । వృత్తి సంతతమలవడ మత్తులెరి ॥ మిత్తి యనమించు
యంగభూమీశ సుతుడూ ॥ (౯)

౧౦. కీ ర్త న. (యోగం.)

రాగం - శుద్ధసావేరి, ఆదితాళం.

ప ల్ల వి.

జాజిరి, జాజిరి, జాజిరి, జాజిరి, జాజిరి, జాజిరి, జాజిరి, జాజిరి ॥

అ ను ప ల్ల వి.

తొమ్మిది ఖాటలు గలిగిన మ్యేడా । మ్యేడ మీద ఘనగుండ్లను జూడా । పెద్దలందరును గుంపుగూడా । చిలుకలైదు బహునాట్యములాడా ॥ జాజిరి ॥

నిజగురునాధుని నిల్కడజూడా । నిల్కడ దేలశితే నిర్మలమాడా । ఆజహరహరులకు అందనిజాడా । యిదేసంసారము దాటే వాడా ॥ జాజిరి ॥ (౧)

గురువు శిష్యులకు గుర్తొకమేటి । గుణము గుదిరినంతట నేసూటి । చూడుముగురిగలిగితే బహుపాటి । గుణహీనుల గుర్తదియాపాటి ॥ జాజిరి ॥ (౨)

ముక్కుతుదది బహుసూటిర ఖాటా । ముగ్గురు మూర్తులు ముణిగినప్యాటా । మూడుమూలములు గలశినచోటా । మూర్ఖవైరులనుచుండే మాటా ॥ జాజిరి ॥ (3)

మోదమలర గురుగోప్యమెతేటా । మోటురండ కొడుకుల కదిర్ఝూటా । వాద భేదములు వదరకు నోటా । వదలక

పాతివే వోచ్చెర స్పోటా ॥ జాజిరి ॥ (౪)

ఎన్నిజన్మములు యెత్తితిమన్నా । యెత్తిజేశినది యేమనుకున్నా । పరిపూర్ణముతాగనుగొనకున్నా । యెఱుకమూలమును వెతికిన సున్నా ॥ జాజిరి ॥ (౫)

ఎన్ని దేశములకేగితే నేమీ । యెన్నిజన్మములుయెత్తితే నేమీ । యెందరు పెద్దలజూచితె నేమీ । యెన్ని జెప్పినా విననివానికి యేంతో అంతే యెక్కువరాదూ ॥జాజిరి॥ (౬)

ఎన్ని ధర్మములు జేశితె నేమీ । యెన్నితీర్థముల మునిగితె నేమీ । యెన్ని యాత్రలని తిరిగితె నేమీ । యేకబ్రహ్మము నెఱుగక పోతే । యెందుకు వారిని యేటిలో దాచా ॥ జాజిరి ॥ (౭)

వింతవింతలవి వినవు మటన్నా । వీనులవిని విననట్లుగయున్నా । విహితవాక్యములు చెవి జొరకున్నా । వీడెబల్లణకు మొగడోరన్నా ॥ జాజిరి ॥ (౮)

భాగవతులశ్రీకృష్ణుని శేవా । బాగుగజేశిన భక్తులతోవా । భళిభళి నాతోలి భవమిడిపోవా । భక్తితో జేశితి శంకరు శేవా ॥ జాజిరి ॥ (౯)

సీతారామయ్యనునాపేరూ । గుణవంతులకందరికి జోహారూ । శ్రీగురుపాదములే కనగోరూ । శ్రీశంకరు దర్శనమేకోరూ ॥ జాజిరి ॥ (౧౦)

వేంకట నరశింహ్వారావు దేశముఖుగారి కృతం.

పరమామ్నాయశిఖారహస్యవిదులై పంచాక్షరీమంత్ర
త। త్పరులై యోగ విచారఘట్టకరులై బ్రహ్మైక్య భావ
స్ఫ్ర హా। త్కరులై ముక్తివధూకరగ్రహణులై తధ్యం
బురాజిల్లుశం। కర రావ్ దేశిక పాద పద్మములకుం కైం
కర్యనిష్ఠాగతిౕ ॥ (౧)

కృష్ణమాచారి కృతం.

శ్లో॥ నానాపాప విమోచనంబు కోరకై। నాచేత న
పిఙంచు యీా। పౌనఃపుణ్య సమః స్సహస్రదళముల్ భ
క్తిౕ స్ఫురత్సౌరభం। బానందాశ్వ మరందముౕ గలుగు
దివ్యామోద విజ్ఞాపనా। నూనాంభోజము సఖ్యమొందు
టకు నేనూహింతు నెల్లప్పుడుౕ ॥ (౨)

కేశవాచారి కృతం.

మ॥ వరవృషవత్సరాన్విత నభంబున కృష్ణదళంబునౕ।
ఖరాఖరగచతుర్ధశీదినమునం బహుబంధు జనంబులతో
భవ। త్పరమకృపాకటాక్షమున భక్తవరేణ్యుడనైన నేను
సుస్థిరముగ నున్నవాడ భవదీయ్య శుభంబులు వ్రాశి పం
పుడీ ॥ (౩)

కృష్ణస్వామినాయుడు సుబేదారు మేజరు

యిలాకే అంగ్రేజీ.

ఉ॥ కమలజగేహి నీచరణ కంజరణన్మణి నూపురాభటుల్ । సమ మృదువాక్య జృంభణ రస స్ఫురణామృత ధారలెల్ల సం । భ్రమమున మీరుజల్లుమదభాగ్య పటాయుత కర్ణయుగ్మమం । దమరగ బిందువాక్కటియు నైన లభించక పోయెనక్కటా ॥ (౧)

గీ॥ ముక్తిదములైన మీపాదములను గాంచు । భాగ్యమెన్నండు గలుగునో భానుతేజ । భవహరంబైన మీసేవ భక్తిమీర । సలుపుటెన్నడు గలుగునో కలుష దూరా॥ (3)

క॥ నాటికికృతార్థుడనునా । నాటికి దురితాప హారుడనాటికిఘనుడ । న్నాటికి భవరాహిత్యుడ । నాటికినే ముక్తుడగుదు నాటినభక్తి॥ (౪)

శ్రీనిజగురు మహారాజుకీజై.

రాళ్లభండి నృశింహశాస్త్రికృతం.

౧౧. కీర్తన. (నీతివివరం.)

రాగం - ఆనందభైరవి, ఆదితాళం.

పల్లవి.

శ్రీనిజగురు శిద్ధాంతవాక్యములు చిత్తగింపవే । సామనసా। పూర్వాకర్మగురు సముదాయములను । పొందకుండవే । ఘ్రామనసా॥ (౧)

అ ను ప ల్ల వి.

కర్మగురువుల నయెవరని యన్నసుమర్మము దెల్పెదవినుమనసా । ధర్మాధర్మము దెలియకతమదే । ధర్మమందురే న్రామనసా ॥ శ్రీనిజ ॥ (౨)

చ ర ణ ము లు.

దానధర్మములుజేశితే జన్మమురా । గలదందురే । న్రామనసా । ప్రాణిముల్లెలందరి వెగవేశితే । పుట్టకుందురట వినుమనసా ॥ శ్రీనిజ ॥ (3)

పరులదూషణలు బాగుగచేయుచు । భక్తులమందురు తమమనసా । మఱియుచు ముందరజన్మములేదని । నరకము జెందుదురో మనసా ॥ శ్రీనిజ ॥ (౪)

బంధమోక్షములు జెందముమేమని ।. భక్తివిడుతురేతమ మనసా । గురువందుష్టైల్యములు । కొన్నిగలవుయని గొణుగుచుందురే వినుమనసా ॥ శ్రీనిజ ॥ (౫)

పాపపుణ్యములు మాకికయేడివి । పరమగురువు కనితమమనసా । తేపతేపకును మనసుని । ర్ణయముతెచ్చుకుందురే న్రామనసా ॥ శ్రీనిజ ॥ (౬)

తత్వమసీ నాలుగువాక్యంబులుతా । మఁదెలుసుకొని । న్రామనసా । యేత్వపీత్వములు జేశితెపూర్ణులకేది । భేదనుని తమమనసా ॥ శ్రీనిజ ॥ (౭)

చలనములేక యచలమును గనితన, చలనముడుగకనే। నామనసా। యిలలో మేమేయనుభవవేద్యుల, మనియె గురుడురే। నామనసా॥ శ్రీనిజ॥ (౮)

ద్వాదశషోడశ వాక్యముల్ విధికృత, మరయకథన్యుల మనిమనసా। తత్వాతీత గ్రంథముగైకొని, దాటితిజన్మం బనిమనసా॥ శ్రీనిజ॥ (౯)

యెన్నిజెప్పుదును యెన్ని వ్రాతునిక, యెరిగి కనగదే నా మనసా। యిన్నిగుణంబులు కన్నమిక్కిలిక। యె న్నజాలనె నామనసా॥ శ్రీనిజ॥ (౧౦)

శ్రీమద్భాగవతా కృష్ణాఖ్య స్వామిని జూడవే నామ నసా। పాదములందున భక్తినిలిపి భవబంధములొడులవె నామనసా॥ శ్రీనిజ॥ (౧౧)

ఫీలుఖాన శ్రీశంకరదేశిక ప్రభువును జేరవే నా మన సా। కీలు దెలశి నీమూాల మెరిగి గురుపాల బడగదే నా మనసా॥ శ్రీనిజ॥ (౧౨)

రాళ్లభండి నరసింహ్మాదాసునకు రాజమార్గమిదివిను మనసా। రాగ రోగ భయరట్టడి గుణముకు రాజ వైద్య మిదె కను మనసా॥ శ్రీనిజగురు శిద్ధాంత వాక్యము చిత్త గింపవే నామనసా॥ (౧౩)

శ్రీసద్గురు మహా రాజుకీజై.

పాములపాటి కృష్ణస్వామిగారు చేశిన కృతం.

ఉ॥ ధారుణి గోలకొండ పుర ధన్యుఁడు శంకర రాయవ ర్యుఁడిం। పారగకీర్తిగాంచె నిహపారద సాదర శారదాబ్జ ముల్। హీరపటీరశంకరమహీధర వెంకటరామదాసుశే। వారశికత్వధీరతతో వాశికినెక్కె నసుస్తదిక్కులన్॥ (౧౨)

ఉ॥ సరసుఁడు రామిరెడ్డి భువి సన్నుతి జేశెను శంక రార్యులన్। వరుసతో ధ్యాన రీతిగను వొప్పుగ శంకరు దీటు బోల్చియుం। బరువడి ప్రార్థనంబు బహు భంగుల పద్యముఖంబు రీతిగా। మరువక దీనభావమున మానస మందున హానిగాదులన్॥ (౧౩)

ఈ, వహబ్ దొరగారు చెప్పిన పద్యములు.

సీ॥ ఉర్వీలోపలమేలు వృత్తముఖైనట్టి ఫీంగాన శంకర ప్రియగురుండు। జ్ఞానోపదేశంబు ఘనుడని మూల్లశ్లి। వేంకటరాందాస్కు వేడుకలర। యిచ్చినగైకొని యిహ పరమందున, యింపుగాకీర్తనయు సొంపుమీర। భక్తితో తనయుక్తి శక్త్యానుసారంబు భుక్తిముక్తుల కనుగక్తిదనర। ధరణిగాంచియుతవపద ధ్యాననిరత। శేవయొనరించి నిశ్చ లసిద్ధిగాంచి। ఖ్యాతివిలసిల్ల భువిని విఖ్యాతిజెందె। శంక రార్యుల ప్రియశిష్య శేఖరుండు॥ (౧౦)

సీ॥ శ్రీకృష్ణు కృప గల్గు శంకర రాయుండు మూల్లశ్లి

రాందాసు ముఖ్యశిష్య। రహస్యనిబిలచి రహస్య వచనంబులు పరులెవర్విననుండపలికెనపుడు । గురువుద్దైవంబుల గురుతుగా శేవించి ముందునాశీర్వాద మొందుమనుచు । పలికిన గనుకొని పాదంబులకు మ్రొక్క సకల సాంబ్రాజ్య సంసారపదవి । గల్గునీకని వరమిచ్చి కౌగలించి । కరుణ మదినెంచి మముగాంచి కానిమంచి। వరము శంకరుగోరుము వరుసతోడ ।ననుచు వేంకట రాంరెడ్డి కానతిచ్చె ॥ (౧౧)

శ్లో॥ శ్రీమచ్ఛంకర తీర్థానాం। విజ్ఞాపయితి సన్నిధిం । వేంకట్రామదాసాఖ్యాతో భక్తవరశిష్యమాణ ॥ (౬)

శ్లో॥ వేదాంతమార్గనిరతోః బ్రహ్మైక్యజ్ఞానతత్పరాః। భవద్భ్యశ్శంకరాచార్యాః । భూయోం భూయో నమో నమః ॥ (౭)

శ్లో॥ ఫీఘ్రానానివాసేనా । భవతాంభాగ్యసాక్షితం । భాతిత ప్రసనుక్కేణ । న్మ్యామేదవిమలాత్మనా॥ (౮)

శ్లో॥ పరిపూర్ణమనోరధావయం । భవతామచ్ఛకృపావలోకనాత్ । భవదీయ్య శుభంప్రతీక్షమాణాః । స్సహపుత్రైస్సుఖబంధుభృత్యవర్గైః॥ (౯)

శ్లో॥ యూయంప్రేషయతక్షిప్రం । భవత్కుశల పత్రికాం । ప్రతీక్షాన్మ్యామ యం సర్వే । చకోరాశ్చంద్రికామివా ॥ (౧౦)

సీసార్ధపంచరత్నములు, యేడ్వే మువహాబ్,కృతం.

సీ॥ శ్రీమత్కవీశ్వర శ్రేష్టులనొనియాడి! శేవించిక్రమొక్కెద శిరమువంచి । పంచరత్నములనే పద్యముల్ సీసార్ధ పరముగాజేసితి పఠనజేయు । వలయుతప్పులు చాలవచియింంచినాడని । వంచానజేయుకుంచుడీ । సభశోభితులార । మంచివాటీగజేయుడీ । ఛంద్దాన్సుమొదలౌకావ్య । లిందు కేచదువాలేదు । సంధేహమేరాదుమీ। యంవారికీదయయుంటే । వంచానచేయకుంచుడీ, । సభశోభితులారా, మంచివాటీగాజేయుడీ॥ (౧౨)

సీ॥ మూలమల్లాన్వయ ముఖ్య వెంకటరామదాసరారమ్మని తక్షణమున । గాంచిమస్తకముపై ఘనహస్తమును జేర్చి, త్రివిధదీక్షలొసంగి దివ్యమైన । పదిరెండుపదహారు పరమార్ధవాక్యముల్ । మంత్రాయయూగామూదెల్పిరి । సంసారభ్రాంతి । తంత్రామూ తెల్లాదుల్పిరీ । మధురాకవిదాసహృదయ, మందూ నివశించియుండే । బుధనూతశంకరాఖ్య । సదయాదేశికవరులు । మంత్రాయయూగామూదెల్పిరి । సంసారభ్రాంతి । తంత్రాము తెల్లాదుల్పిరీ॥ (౧౩)

సీ॥ శ్రీశంకరస్వామి శృంగారమొలుకంగ చేశెకొందరికుపదేశ బోధ । ఆబోధ మెట్లన్నఅహామె బ్రహ్మాంబనే, అదిసహించగలేక దానిపైది । కోరితిగాని కోర్కె

దీరకపాయ । మీచేరహితంబై పాయానూ । తిరిగీరానే రా, దోచాకలేకాపాయనూ । ఆశంకరావాతారమలీ శంకరూలసమమూ, నా । శంకాలన్నిదీశి, వశీత్రిశాభళి భళి । మీచేరహితంబై పాయనూ । తిరిగీరానేరా,దో చాకలేకా పాయనూ॥ (౧౪)

సీ॥ మీపాదశేవచే మేలైనయింబోధ గల్గెగా యే మందు కరుణశాలి । మీపాదతీర్థంబు మాకుదొరికినయంత భవనాశమును బొంది భ్రాంతిదొలగె । మెరుకయను మాయతానెరిగి పాయనునాటె। దానితోలేచిపోయనూ। సకలప్రపంచ మేమిలేకుండా బాయనూ। యీరీతిపోయి న,మీదె మీఘనముండనోడాం । స్నీరీతిదాని పల్కా యేరీ యెవరున్నారికనూ । దానితోలేచి పాయనూ । సక ల ప్రపంచామేమి లేకుండాబోయనూ॥ (౧౫)

సీ॥ శ్రీమద్గురుశ్రేష్ట శ్రీశంకరాచార్య శ్రీకృష్ణశేవక శ్రీరమేశ । నాంపల్లియను గ్రామమందు నివశించియు నియమైన భక్తులనరయుచుందు । నాకామిమ్ముగొనియాడ వేరెవ్వరైనను । యింద్రాదిసురలాకైనాను । వశముగా కుంటూ। పేంద్రాదివరులకైననూ । ఫీల్ఖానవంశమెల్లా । పావానమొందాజేయా। బూనియందవ తరించిన । దేవ్రూడా దీవెనావ । యింద్రాదిసురలకైనానూ। వశముగాకుం డు పేంద్రాదివరులకైనాను॥ (౧౬)

౧౨. కీర్తన.

నాటకురంజిరాగం - జుల్వతాళం.

పల్లవి.

వచియుంచిరె చెలియా - అచలం ॥

అనుపల్లవి.

హెచ్చయినా ముత్యాలు గూర్చిన । పచ్చలతీరూ ।
స్వచ్ఛమైనా బోధాదెత్వైయాచార్యులేవీరూ ॥ వచి ॥

ప్రకృతిత్వయదోష రహితభావసీయ్యులే । సుకృతము
పనిషద్వాక్యవ్యాబోధన సూత్రధారులె ॥ వచి ॥ (౧)

ఎఱుకలేక మరుపుగాక యేకమైనారు। పరిపూర్ణ వ్యా
దయాభక్తశిష్యా భావసీయ్యులే ॥ వచి ॥ (౨)

రూఢిగాను ద్వాదశాక్షరి తోడుజేశిరి । యాడజూ
డ షోడశాక్షరి జాడమాన్పిరీ ॥ వచి ॥ (3)

మాదిరాజు సూర్యరావు హృదయ మందిరంబున । బో
ధానందాతీతా అర్చనాది పూజ్యులే ॥ వచి ॥ (౪)

మాధవరాజు వెంకటప్పరావు మండలేశ్వరులే । శ్రీ
రాధారుక్మిణీసహిత । రాధానియ్యులే ॥ వచి ॥ (౫)

రంగైనాగారాయుపల్లె । వరలింగయాఖ్యులే । అంతరం
గ మందె వెలశిన గురులింగమూర్తినీ ॥ వచి ॥ (౬)

పాలు, శ్రీహైదాబాద్ । నగరమందునా । ఫీలుఖా

నా శంకరదేశిక । ప్రభువులై వెలశిరీ ॥ వచియించిరె చె
లియా॥ అచలం ॥ (౭)

౧౩. కీర్తన. (రామరాజుకృతం.)

శంకరాభరణరాగం - ఆదితాళం.

పల్లవి.

దాసానదాసులకు దాసుడనయ్య గురుడా ॥

అనుపల్లవి.

ఆశా, పాశ మోహాదులనెల్లనిల । బాసీమోక్షాపేక్ష,
కోసామైయ్యుండేవారి ॥ దాసాన ॥ (౧)

చరణములు.

ఈషాణత్రయములు దోషామనుచుభువిని । కాషా
య వస్త్రములుగట్టినిర్ణి స్మరియించె ॥ దాసాన ॥ (౨)

దశేంద్రియములకు । వశులుగాకనీకోసామే । ఏకద్రి
ష్టిజేసేటి వారిదాస ॥ దాసానదాసులకు ॥ (౩)

అష్టాంగ యోగములనభ్యాశించియు పరమ । నిష్ఠా
సలిపినట్టి శిష్టులదాసదాస ॥ దాసాన ॥ (౪)

ఆరూమతంబులకారూబారులు, మీరికోరికలేని విచా
రులైన వారిదాసాన ॥ దాసాన ॥ (౫)

కాయాశిద్ధులుజేశి కలమాయతోనుగాక । గుహాలా
యందూ కూచుండి। మిమ్ముస్మరియించె॥దాసాన॥ (౬)

పంచేంద్రియంబుల పాలీటబడకను। మంచిగుణాన్భవ మనె। హరిభజనజేసే। దాసాన దాసూల దాసుడన య్యనీ॥ దాసాన॥ (౭)

వాసీగఫీలుఖాన వంశాధిపతి। చెంద్రశేఖారూని। ని త్యశేవించెవారి। దాసాన దాసూలకు దాసుడనయ్యను॥ దాసాన॥ (౮)

వాసీగగరుడపురి వాసూడయ్య రామదాసూని బ్రో చిన శైవశిఖామణి। దాసాన దాసూలకు వాసూడన య్యసీదాసా॥ దాసాన॥ (౯)

౧౭ - కీ ర్త న.

మారువరాగం - ఆదితాళం.

ప ల్ల వి.

పరమేశయనరో। మూఢచిత్త పరమేశయనరా॥

అ ను ప ల్ల వి.

పరమేశయని నీవుపలుమారు బలికితే। చిరకాలమును బ్రోచె బిరుదుగల దటరా॥ పరమేశ॥

కరినేలెనటరా, మూఢచిత్తమ। కరినిద్రుంచెనురా। ద నుజరావణూని। అనుజవిభీషణుని। మనవిగైకొని। లంక కును రాజుచేశిన॥ పరమేశ॥ (౧)

అతిదారిద్ర్యముచే। ద్విజుడొచ్చి తనస్తితివినపరచే।

మితిలేని అయిశ్వర్య మతిశయముగనొసగి, క్షితిలోదా
సులపై,అతిప్రేమగలిగిన॥పరమేశయనరా॥మూఢచిత్త॥ (౧)

వాలినిద్రుంచి, కిష్కింధ సుగ్రీవునేలించీ। పారావార
ముపైని। వారాధిబంధించి। బోరూడౌదశకందరు, మో
రికదీరిచిన। పరమేశయనరా॥మూఢచిత్త॥ (౨)

నిగమాగోచరుడూ। కృష్ణదేశిక। యోగిప్రియవ్రతు
డూ। రాగద్వేషమూల। త్యాగాముజేయించే। యోగి
శంకరదేశికేంద్రూని మదినమ్మి। పరమేశయనరా॥మూ
ఢచిత్త॥ (3)

శ్రీశంకరదేశిక ప్రభువులవారు, రాజాపేట
కుదారాకు పోయినందున, అనగాసప్తా
హ రుణ విముక్తిసంచారం వెళ్లినప్పుడు,
రాజాపేట వారుచెప్పిన॥

౧౫. కీర్తన.

రేగుప్తిరాగం - ఆదితాళం.

పల్లవి.

శంకరదేశికులొచ్చిరమ్మా శ్రీఫీలుఖానా శంకర॥

అనుపల్లవి.

సంకల్పాముతెరింగి సద్భక్తులాకునిష్క। శంకముగా
బోధపాంకముగా జేయూచూ॥ శంకర॥

చరణములు.

ఖరనామ సంవత్సరమునందూ। యీభాద్రపద, వర శుద్ధదశమి శుభదినమందూ। సరగూనరాజపేట, కరుగూ దెంచినయంత। పురజనూలూనుమోద। భరితులై శేవజే య ॥ శంకర ॥ (౧)

భేరిమృదంగతాళములూ, సానాయివంక। ధారాత మ్మాళ బాజాతోను। పేరుకెక్కినజమూ। నారూడుబా లారాము। కోరికతోడనె దూరుకొని వెంబాడిరాగా॥(౨)

పువ్వూలుమేనగుప్పుచూనూ। పుణ్యాంగనాలు। న వ్వూలందాము మించగానూ। జవ్వాజికుంకుమాది। చం దానములుబూని। నివ్వాళులివ్వగానూ। నిండూసంతో షమూన। శంకర ॥ (3)

మతిమంతూలెన్నాగాను సుజ్ఞాన। వరుడైనభాగవత కృష్ణ దేశికులాభజాన। సతతామూసేయూచును। కు తలామందూనభక్త, హితపూజలంగాడిగాను। అతులీత మున వెలుంగు ॥ శంకర ॥ (౪)

అందాముగాను జనుదెంచి। శివదేవాళంబునందూ ప్ర వేశామూనరించి। పాండూగహరిహరగురు। పుణ్యాచా రిత్రప్రతి। దినమందూ భజనజేయుచుండూ రెల్లప్పుడ నగ, శంక ॥ (౫)

జ్ఞానోపదేశమూనుజేశి । కడతేర్చుమార్గ మూనుదె ల్పుచు దగ్గెరదీసి । మానావులకు మూఖ్ఞ మానాస మూలు బాపి, । సానూరాగమున మోక్షసార మెరుంగ జేసే ॥ శంకర ॥ (౬)

సందేహాముల నెల్లద్రుంచి । భక్తులొసంగువం । దనము లును గ్రహించి । డెందాములోన పరమా । నందమునూ వాసించి । ముందారిమార్గమూల । చందాముతా దేల్పు చు ॥ శంకరదేశికులొచ్చిరమ్మా శ్రీఫీలుఖానా ॥ (౭)

శ్రీశంకర దేశిక ప్రభూ మహారాజుకీ జై.

౧౬. కీర్తనలు.

ముఖారిరాగం - అటతాళం.

పల్లవి.

శంకరప్రభుశేవజేతామా । శ్రీఫీలుఖానా ॥ శంకర ॥

అనుపల్లవి.

ఇంకయేమని చెప్పుదునుయెటు । వంకజూచినభక్తులే కడు । పొంకమున గుమిగూడియునుపర । పంకజంబులువి డువజాలర్రు ॥ శంకర ॥

చరణములు.

నిక్కముగమదిలోన గోరియు । సన్మార్గమూన । చక్క గను । సన్నిధినిజేరియు । యెక్కడెవ్వరుగారుమీారే । ది

క్కటంచని భక్తితోడుత। మ్రొక్కివేడిన భక్తవరులకు।
మోక్షమిచ్చితరింప జేసిన॥ శంకర॥ (౧)

కోరికనుమదిలోన దెచ్చియూ। వేగమున। నంగూనూ
రివెంకయ్యాను మెచ్చియూ। సారెసారెకు తత్వబోధర।
సానుభవమును జెందెగావున। తారకోక్తులు నుగ్గడింపు
చు। నేరుపునవిలసిల్లుచుండును॥ శంకర॥ (౨)

ఉల్లమునమీభక్తిమరువానూ। కడతేర్చుమని। పు
లిగిళ్లసోమయవచ్చి వేడానూ। కొల్లలుగసిరి గలిగియు
ను। వర్ధిల్లుమనిదీ వెనలొసంగుచు। తెల్లముగనివసించినా
డట। తేజమంతట నివ్వటిల్లగ॥ శంకరప్రభు॥ (3)

నిండుకోరికపండు పండానూ। పుల్లూరువంశమండను
డు బుచ్చెయ్యదండాను। అండబాయకనిల్చిమీపద।
పుండరీకములకును మ్రొక్కెద। యిందునాశీర్వచనమని
కో। రుండగా దీవింపుచుండును॥ శంకరప్రభు॥ (౪)

ఆయురారోగ్యాభివృద్ధియూ। పెద్దాల భక్తియందు
మోదామందు బుద్ధియు। పాయకసుధనధాన్య పుత్రపౌ
త్రలాభముగల్గునంచని। జేయునాశీర్వాద మెప్పుడు చిత్త
మున సంతోషమడరగ॥ శంకర॥ (౫)

దేశదేశములందు వెలశియూ। భాగవతకృష్ణ। దేశి
కులనామంబు దలచియూ॥ కాశిగయరామేశ్వరంబులు।

వాశిరావని యెంచిజూచియు । పాశబంధములన్నిగోశి ॥ భాసురంబుగ వెలుగుచుండే ॥ శంకరప్రభు శేవజేతామా శ్రీఫీలుఖానా శంకరప్రభు శేవచేతామా ॥ (౭)

౧౭ కీర్తన.

రాగం శ్యాహాన - ఆదితాళం.

పల్లవి.

తెలియరారాజీవయా । తెలివేదేహములాని

అనుపల్లవి.

ఇలనూ వంధ్యాసూనువలెనూ । భూవలయామాని । తెలివిచే బయలుండా దెలిశేయా తెలివీని । తెలివిచేతానే పట్టితీశివేయ్యారపోసీ ॥ తెలియరా ॥

చరణములు.

కలల్లోనా గన్నాయా యర్ధముల్ నిజామానే। వెలశీనత్రి భువనంబుల । కలగాను మదిలోయెంచి ॥ తెలియరా (౧)

ఎరుకామరుపూలా దెలిశే । మెరుకానే । నేనాని । మెరిగుండమూ మెదిరిస్తె। గురువాజ్ఞగలదాని॥ తెలియరా (౨)

పాంకాముతోఫీల్ఖాన । శంకారేంద్రునిపాద । పంకాజామూలునమ్మి । శంకాబాయూమువేగ॥ తెలియరా (3)

౧౮ కీర్తన - రాగం,

సౌరాష్ట్రరాగం - ఆదితాళం

పల్లవి.

ఎన్నటికోకద నీలోజేరుట । జగదీశ్వరహరహర ॥ఎన్న టికోక దనీలోజేరుటా ॥

అనుపల్లవి.

ఏలగలిగె నాలుగుదేహంబులు । యెవరూ చెప్ప రూ । కీలుదెలియకను కాలునిపాశము । లోనబడిరి జను లందరూ । యేలసుఖంచక యేలదుఃఖమిక । కీలుదెలిపె గురుపాలబడకచెడి ॥ యెన్నటి ॥

చరణములు.

భోగభాగ్యములె తుచ్ఛసుఖములివి । వినరూ - అవి గనరూ । భాగవతులశ్రీ కృష్ణనిజగురుని । పదములుగోరక కొందరూ । యోగంబుల బహుయోగంబులబడి । త్యాగమెన్ని జన్మముల గనకచెడి ॥ యెన్నటికోకద ॥ (౧)

యేలగలిగె దేహములకవస్థలు । యవరూ । వివరించ రూ । నాలుగు అభిమానంబుల విడకను । గోలుపోయిరి నరులందరూ । యేలచింతలిక యేవిచారము । ఖీలుఖాన శంకరుజేరకచెడి ॥ యెన్నటికోకద ॥ (౨)

ఉ॥ శ్రీమతిమీపదంబుల, స్మరించిన వేంకటరామ రెడ్డిగా । రీమహి మీకృపామహిమవృద్ధి బరంగినరీతిభూ జనుల్ । మీమృదుపాదభక్తి దగమించుటలున్నవినీహర్షిసై

తిము౯ । వేమరునాత్మజూతను వివేకత శంకరరాయధీ
మణీ ॥ (3)

ఉ॥ వేంకటరెడ్డిగారికిని వేడుకమీకరుణా కటాక్ష
ముల్ । పొంకముగా ప్రసన్నగతి భూషణశేయ నతండు
తత్వవి । జ్ఞాంకుర చిత్తుండై ప్రబలుడౌ నిహమందు పరం
బునందుమీ । శంకరలీలలం బొగడశక్యమే శంకరరాయ
చిత్తనీ ॥ (౪)

క॥ మీవదనచంద్ర దర్శనమే వేళను నాదుమానసేం
దీవర । మెంతో వాంఛ జేయుచుండును । కోవిదశంకరబు
ధేంద్ర గుణరత్ననిధీ ॥ (౫)

౧౯. కీర్తన.

కమాసురాగం - ఆదితాళం.

పల్లవి.

శంకరునిమెడబాయజాలనె-పంకజాక్షిరో ॥శివశంకరు॥

అనుపల్లవి.

వంకాలన్నిదీర్చిన నామెంచిం-కాకరుణించెప్రభు ॥ శం
కరుని ॥

చరణములు.

కోటిసూర్యులతోటి సరిగల । సీటుబల్ ధాటే । యే
టిమాట లక్ష్మీపిరితోటి సాటిలేర నేటి॥శంకరుని॥ (౧)

అంగనలు పదివేలుగూడిచె । లంగుచుండగనూ । మం
గళా వాద్యములతోపొంగి యానందించె॥శ్రీశంకరుని॥(౨)

రమ్మని కృపజేశినేసే । సామ్మనీయనవె । యిమ్మహిలో
నమ్మువారిని । జమ్మాగారక్షించేప్రభు॥శంకరుని॥ (౩)

భాగవత శ్రీకృష్ణమూర్తిని భజనశేయూచు । యోగ
మోగముల సంధిబాగూగా దెలిశిన ॥ శ్రీశంకరుని ॥ (౪)

ఫీలుకాన శంకరుండను పేరుగలమేటే । చాలుచాలు
నంన్నాదాక - మేలుగా బోధించునట్టి ॥శంకరుని॥ (౫)

మాదిరాజు వంశలక్ష్మణమంత్రి సుతుడైనా । మేదినీశ్రీ
సూర్యరావని । మెచ్చివరములిచ్చుప్రభు ॥శ్రీశంకరుని॥ (౬)

శ్రీశంకరదేశిక ప్రభుమహారాజుకీజై.

నరహరిరావుకృతం.

సీ॥ శ్రీకృష్ణ గురుని సత్కృపమెంత · ఘనమో త
లంపమీకడకు చెలంగివచ్చి । పట్టిమిమ్ములనొంచు భ్రమ
రకీటకన్యాయమున తమరీతి మిమ్ములరచించి । భువనంబు
లోని మానవసమూహంబు లొక్కొకమారుమీహున్న య
డకువచ్చి । వాత్సల్యమునుగోరి వరుస మాయాంధకార
మున సద్వస్తుక్రమము లనక । బీదలై యుండువారికిమో
దమలర । వస్తువులజూడ వెలుగిచ్చి వరసుసౌఖ్యములను
బ్రతికించు । మీవంటి ముఖ్యగురుడు । గలడె ఫీలుఖాన

శంకరాగ్రణీసుధీశా ॥ (౭)

చ॥ ఘనమగు సౌఖ్యమొందు నధికారము లెవ్వరికైన లేవు క। ల్గిననవి శాశ్వితంబుగ ఫలింపవు వేంకటరెడ్డిగారు. మీ। యనయ కటాక్షముఁ। బడశిశాశ్వత సంపదనొందె నంచునే। వినిముదమొందుచుండు నదివేమరు శంకరరాయచిక్షనీ ॥ (౮)

చ॥ నానానేక వనంబులఁ తపములెన్నం జేయుయోగశ్వరుల్। శ్రీనాథాకృతి జూచియుండుదురు యోచింపంభవద్రూపిమై। తానామర్త్యుల కింపుగాసులభ సత్కారుణ్య తల్పోవదే। శానందంబియలేదు శంకరసుధీశా నిత్యతేజోనిధీ ॥ (౯)

౨౦ కీర్తన.

రాగం - ఆనందభైరవి - అటతాళం.

పరమేష్టిగురువుల పయినచెప్పినది.

పల్లవి.

రామామాటాడవేమిరా। నన్నురమ్మాని పిలువావదేలరా ॥ సీతారామా ॥

అనుపల్లవి.

దాతాలందరు జేప్పావింటిని। నేనీ॥ దాసాకోటిలో జేరియుంటిని ॥ సీతారామా ॥

చరణములు.

కృష్ణావతారామునెత్తితే । బాల। కృష్ణాలీలలమేలూ
జూపితే ॥ సీతారామా ॥ (౧)

మాధావకృష్ణానిపిల్తునూనిన్ను। మదిలోనేవుంచినే ।గొ
ల్తునూ ॥ సీతారామా ॥ (౨)

మోక్షా మిచ్చుటకై నే । వేడితిన్రా । రాక్షసాంతక
రా వైభవీ ॥ సీతారామ ॥ (3)

లక్ష్యాపెట్టక వున్నావేమిరా । నిన్నారక్షణమైనానే।
వీడరా ॥ సీతారామా (౪)

భాగావతుల కృష్ణదేవుడౌనిన్ను । భజనాజేతుము ప
రం ధాముడౌ ॥ సీతారామా ॥ (౫

ఫీలుఖానవంశాధీరుడా । ప్రేమమీర శంకరదేశీకేం
ద్రూడౌ ॥ సీతారామా ॥ (౬)

వందానమిదుగో గ్రహించు మిూసాదు । మందాబుద్ధు
ల దోలగించుమిూ ॥ సీతారామా ॥ (౭)

మాపిరాజు వంశౌజనితుండౌ । సూర్యమంత్రి నేలు
మా సీతాకాంతుడౌ ॥ సీతారానూ ॥ (౮)

శ్రీసద్గురు మహరాజుకీజై.

ఉ॥ శ్రీనెరయుణ జగద్గురుడు పృధివిఁజెరించెడిమాన
వాళికిఁ । జ్ఞానముబుట్టజేయుటకు జక్కగనీతనువ్రుఁ భ

రించిఫీల్ । ఖానసమాఖ్యబూను తగుసమ్మతి శంకరరా యనిఁ మదిఁ।ధ్యానముశేయు వారుభవతండము దోలుట దెంతచిత్రమో ॥ (౧)

గీ॥ అనుదినమును మీాస్నేహము । నెనరుఁసుజ్ఞాన వృద్ధినియమమును । దలంచిననా । చింతదొలఁగె, ధరను తు ఫీల్ ఖాన శంకరబుధవరేంణ్యా ॥ (౨)

భ జ నా.

జైగురుశంకరభోలానాధ్-పతితపావనపంఢరినాధ్॥
మనాంపుండరీక వరదహారివిఠేల్॥

౨౧ కీ ర్త న.

ఆనందభైరవిరాగం - ఆదితాళం.

తంగామమెట్టూ.

ప ల్ల వి.

శ్రీభాగవతకృష్ణ । శ్రీభాగవతకృష్ణ । సేవకుఁడైనట్టి । శంకరుడీతడంమ్మా । ఫీల్ ఖాన శంకారుడీతడంమ్మా ॥

అ ను ప ల్ల వి.

బాలప్రాయములోనే। భక్తిసద్గురునీపై । బాగుగవుంచి నాడమ్మా । వీరిభాగ్యామే మందుమమ్మా ॥ శ్రీభాగ ॥

చ ర ణ ము లు.

పంఢరీనాధూడూ । పరమదయాళూడై । ఖండితముగ

నిల్చెనూ।శంకరు, హృత్పుండారీకమందును॥శ్రీభాగ॥ (౧)
వేశెను బ్రహ్మాసత్రం । వేలసంఖ్యలవరకు । కాశీయింకు
జేనమ్మాయీ । భాసామానులేకొమ్మా ॥శ్రీభాగవత॥ (౨)
పారాయణాదులు । భక్తితో జేశిరీ । నారాయణాభజ
నా । పరమా, యాక్తితో గురుభజన॥శ్రీభాగవత॥ (3)
ముందు సప్తాహము । అందముగను జేశె । సందేహ
మిది పోయెను।జనులకా నందామధికమాయనూ॥శ్రీ॥(౪)
నందనమార్గశిర। మందు । ఆరంభామయా । పొందు
గ । పుష్యశుద్ధము । తాదియవర । వందామయినా చం
దము ॥ శ్రీభాగవతకృష్ణ ॥ (౫)
దాసలక్ష్మణదాస । దాసుడుజూచేను। రోశేనుయిహ
సుఖము । శ్రీనీ। వాసాగురునికృపనూ ॥ శ్రీభాగవత॥ (౬)

౨౨ కీ ర్త న.

కాంభోజిరాగం - యేకతాళం

మాయయను సంకల్పమహారాజు
అనేకబ్రహ్మాండములు పైనవేళినా

మో డి కీ ర్త న.

వెంకటాపురం - లక్ష్మయ్య కృతం.

పల్లవి.

వేస్తిచూడోయి।వక మోడీ। నా। పేరేమాయలగారోడీ॥

అనుపల్లవి.

వాస్తవంబుగనాస్తితేయిది । కాస్తసేపిటు । జూస్తెజాలుసు । యీస్తలంబున । జెగదుత్పత్తి గజేస్తినా వస్తాదిజూడడుడి ॥ వేస్తి ॥

చరణములు.

అంకిలిజేప్పానువిను । సంకల్పముఁ సిద్ధిగావించి । పాంకమూ నారూపామే । సంకల్పమని యార్యా తెంచాగ ॥ వేస్తి ॥ (౧)

అండముఁ పిండాండముఁ ॥ బ్రహ్మాండముఁ । గావించివెంటనె । రెండు మూడొక సారె । క్షణమున ఛెండినే । లేకుండజేశెద ॥ వేస్తిచూడోయి ॥ (౨)

తామసా రాజాసముపై । ప్రేమసత్వా ముండాజేశి । కామమూ । క్రోధామూలోభా । మోహాముకల్పానజేశి ॥ వేస్తి ॥ (౩)

నేనెలోకులలోనగల్గి । యనేకబుద్ధులు దోపజేయుచు । కానిపోని కలహాములను । పూనుకొని - నాలో - నే నవ్వుచు ॥ వేస్తి ॥ (౪)

సూక్ష్మరంధ్రా మందూనెనే । నూటిగా నివసించ్చియుండి । మోక్షమాపేక్షించు వారికి । దీక్షచే గనుపింతు చూడుడి ॥ వేస్తి ॥ (౫)

నాలుగు మహావాక్యములను । చాలుగా సృజియించి పెట్టి । కీలు దెలియాకుండా జేశి । మేలుగా నావలలో గూలగ ॥ వేస్తి ॥ (౭)

క్షేత్రక్షేత్రజ్ఞుండానైనా । సూత్రము దోచానివ్వక । మూత్ర పతన స్థలమూనందే । మాత్రమూ । భ్రాంతి విడకుండా ॥ వేస్తి ॥ (౮)

అంతు నాదింతాని తెలియా । రెంతవారా లైతే నేమి । వింత వింతాలు గావించి । వంతుబాపిక రంతుజేయక ॥ వేస్తి ॥ (౯)

వాసిగా భాగవతా కృష్ణా । దేశికప్రభు వరుడూన న్నతి । మోస గాడని నాకోసామే । చేశె కందార్థంబుల గ్రంథము ॥ వేస్తి ॥ (౯)

బింకమూచే వుండే నేనే । వంకకూ బోయీనా జూచి । శంకరా రామేంద్రా మంత్రే । వంకలూ బెట్టూను కాని ॥ వేస్తి ॥ (౧౦)

వెంకటూరామదాసూ డా । టంకమూ లేకాపడియుండి । శంకరా రామేంద్ర మంత్రి । కింకరూడై నన్నూ దెలసే ॥ వేస్తి ॥ (౧౧)

దరిశనా మాత్రంబునా సూ । దరిశనం సుపుత్రూడై నా । స్థిరాముగా లక్ష్మణాఖ్యాయుడు । విరాళిచే నా

సితి రచియించే ॥ వేసి ॥   (౧౨)

శ్రీసద్గురు మహారాజుక్‌జై.

౨3. కీర్తన.

హిందూస్తాని రాగము.

మాదిరాజు సూర్య రావు కృతం.

పల్లవి.

ఇసీ ప్రవాహామే । బ్రహ్మాజీభీ । డుబు డుబు కేవ్రా । మహాహై

అనుపల్లవి.

. నామనామతుం । భజనే ప్రాప్యారే । కాహెకుమగురూర్ । కర్తాహై ॥ రామ ॥

చరణములు.

. జనన మరణకే । ప్రవాహకూతూ । కిస్ నావుసేపార్ హెూతాహై ॥ రామ ॥   (౧)

సద్గురుజీ నేవు సీనావుకూ । మల్లాహెూ । పార్ కర్తాహై ॥ రామ ॥   (౨)

జపమేకభ్ నహీ । తపమేకభ్ నహీ । ధ్యానమేకుచిభీ । నహీనహీరే । సద్గురుజీకే చరణకమలబిన । జోకుఛ్ సంఝే మిథ్యారే ॥ రామ ॥   (3)

భాగవతాస్త్రీ । కృష్ణగురూనె । ఫైజ్ । పాకె ।యిస్ ।

దునియాకూ । పావనకరనే । ప్రాప్తహువేసబ్ । భక్త
కోటి ఉద్ధారకేలియ్యే ॥ రామ ॥ (౪)

శంకరప్రభుకే। దాస్ భాస్కరు । వేదోబాతే । కహె
తాహై । సద్గురుజీకే । చరణసెమాయా । గయేతోనిజ
పద । రహితాహై ॥ రామ ॥ (౫)

౨౪. కీర్తన. (భక్తి)

ఇంద్రసభ ధాటి.

శుద్ధ కాంబోధి రాగం - రూపక తాళం.

పల్లవి.

దేశికవర । దేశికవర । దేశికానాధా । నీ, దాస దా
సులకునే । దాసుడ నాధా ॥ దేశికవర ॥

అనుపల్లవి.

పంతామూజేయుటమేరా । పతితపావనా । కా - శాం
తమైన కరుణ జూడు । కమలలోచనా ॥ దేశిక ॥

చరణములు.

మాయను విడజేయునట్టి । మహిమ గలిగినా । పాద
మూలే నమ్మితి । నాపాపనాశనా ॥ దేశిక ॥ (౧)

సకల నిగమ సారమైన । సత్త్వబోధనూ । నా-వికల
మానసంబు పట్టి । పెకలి ద్రుంచుమూ ॥ దేశిక ॥ (౨)

. భాగవతుల కృష్ణ గురుని । భక్తుడావైనా । నీ - త్యా

గభోగమూల నెన్న తరమే మాయునా॥ దేశిక॥ (3)
ఫీలుఖాన। వంశ జలధి పూర్ణ చంద్రుడా। శ్రీ -
శంకర దేశిక నాథా। నావంకదీర్చితే॥ దేశిక॥ (౪)
మహావిరాజు వంశ సూర్య। మంత్రి సేవితే। పాదుగా
నాభ్రాంతులన్ని। పట్టిముంచితే॥ దేశిక॥ (౫)
శ్రీరామకృష్ణ శంకర దేశిక ప్రభు మహారాజుకైజై.

గండికోట - నృశింహాచారి కృతం.

శ్లో॥ పాయాత్ శ్రీరామచంద్రః। సతతశివకరః। సజ్జ
నానందకారీ। సీతా లాభాతి రామః। కమల నయనకః।
సత్యవాదీ సమేశాః। శాంతంకాంతం సమేశం శుచిగుణ
నివహం। సాధుమార్గ ప్రవృత్తం। పాయాత్తం శంక
రేశ ప్రథితనరవరం। సూరినమ్యానసీయ్యం॥ (౬)

శ్లో॥ శ్రీమచ్ఛంకర రావు కీర్తి వనితా కాంతం ప్రియం
కామినీ। సర్వం విశ్వమవేక్ష్య। కుత్రచిద పిప్రాప్తానసా
సుందరీ। గత్వాస్వర్గ మవేక్ష్యతత్ర విభాగం। శక్రంపు
ననిర్గతా। పాతాళః సజలం। నిరీక్ష్యనితరాం। స్వే
తాభవచ్ఛంద్రవత్॥ (౭)

శ్లో॥ అపకీర్తిర భూత్సభూతలే। నచమేరుంప్రదదా
తి। సోప్యసౌన సముద్రజలం నవినశ్యతీ। తృపరాబాధ
తి సజ్జనావళిం॥ (౮)

శ్లో॥ భక్తశ్శంకరరావు సూరివరకః। ప్రహ్లాద ఏవాపరో । దానంతస్యనవిద్యతే పరతరం । తేస్తః పరేశంకరే । ఏవంసూరిజనః సదానిగరతి॥ శ్రీకంఠభక్తేశ్వరం। యంపాయాచ్ఛివమలః। సదా శివపరః। తంచేవదేవేశ్వరః॥ (౯)

శ్రీశంకర దేశికప్రభూ మహారాజుకీజై.

౨౫. కీ ర్త న. (భ క్తి)

ముఖారిరాగం - ఆదితాళం.

ప ల్ల వి.

పంఢరిపురవాసా । నాపై। పంతము లేటికిరా ॥

అ ను ప ల్ల వి.

దండిగదాసునిపై ! దయతోడుత । దరిశనమివ్వగదే॥

చ ర ణ ము లు.

నిండుభక్తితోడా । నేనీ । యండజేరినాడా । ఖండితమేటికి నాయందుననీ । కరుణజూపరాదా ॥ పం ॥ (౧)

స్థిరుడవునీవేసుమీ । దురితా । హరుడవునీవేసుమీ । చెరుడవునీవేసుమీ। పరాత్పరుడవు నీవేసుమీ ॥పం॥(౨)

నమ్మినానునేడూ ।నా। నమ్మికైనజూడూ । యిమ్మహిలోనీ । కన్నదయాళుడు । వెటుజూచినలేడూ॥పం॥ (3)

పిలువగా నెరంమిమ్మో।అభయము।తలువగా నెయిమిమ్మో। కలకాలమునా।యందుకరుణచే। కాపాడుమునుమీమ్మో॥పం॥(౪)

రాముడవీవేనుమీా।జగదభి।రామాడవీవేనుమీా। జయ
బలరామాడవీవేనుమీా।సీతారాముడవీవేనుమీా॥పం॥ (౫)

వేగమెరావయ్యా।నాతోవీ। రాగమెందుకయ్యా। భా
గవతులశ్రీ। కృష్ణమూర్తివని।భావించెదమయ్యా॥పం॥ (౬)

కీలుదెలిశ్నెనయ్యా। నాకిక। మేలుగలిగేనయ్యా। శ్రీ
లుఖానశ్రీ। శంకరదేశిక ప్రభురూపుడవయ్యా॥ పం॥ (౭)

మాదిరాజువంశా। సూర్యామంత్రి వినుతదేవా। పా
దుగనా మదిమందిరముగగని। పాలించగలేవా॥పం॥ (౮)

మనాపుండరీక వరదహరి విఠేల్.

౨౬. కీర్తన.

అపరూపరాగం - ఆదితాళం.

పల్లవి.

రారావిఠల। రామామనోహర। మామనోరమణిని।
న్నే మదిగోరెను॥ రారావిఠల॥

అనుపల్లవి.

మనోకాంతనిను। నదిలోవేడుచు। మరులుకొన్నది
క। విరహముమాన్పగ॥ రారావిఠల॥

చరణములు.

ముదునదుకుదువదు। సదువదుమాటను। తడబడుచు
నునీ। యడుగులు వెదకును॥ రారావిఠల॥ (౧)

కీరవాణినిను । కోరినదాదిగ । నీరముతైనను । నేరదు
గ్రోలగ ॥ రారావిఠల ॥ (౨)

యేపనిఁజూచక । యేమనలేకను । నీపదములపై । నిలి
పెను చిత్తము ॥ రారావిఠల ॥ (౩)

నిముషము యుగముగ । నెలతకుదోచెను । నిలువదు
ప్రాణము । నీరజాక్షుయిక ॥ రారావిఠల ॥ (౪)

హాహావిఠల । హానాయకయని । పణతిభూమిపై । బ
డి మూర్ఛిల్లెను ॥ రారావిఠల ॥ (౫)

మున్నునీవు జే । శినమర్యాదలు । మెన్నగలేనని । య
న్నదిగనుకనే ॥ రారావిఠల ॥ (౬)

చేరినీకౌగిట । జేర్చితాపమును । దీరగజేయుము ।
రారి మ్రొక్కెదను ॥ రారావిఠల ॥ (౭)

కోటిజెప్పయిం । కేటికిప్రభువర । పాటలగంధిక । బ్ర
తుకదు నినువిడిచి ॥ రారావిఠల ॥ (౮)

భాగవతోత్తము । లాదిగగోలచే । భాగవతులశ్రీ ।
కృష్ణదయానిధే ॥ రారావిఠల ॥ (౯)

ఫీలుఖానశ్రీ । శంకరరూపక । పాలబడెనుమము । పా
లించగనిటు ॥ రారావిఠల ॥ (౧౦)

మాధిరాజవం । శజసూర్యని బహు । మానముజేసే ।
మాధరశ్రీహరి ॥ రారావిఠల ॥ (౧౧)

ఉ॥ వాసవలోకమందునే వనవాసము శేయుచు । వృక్షరాజికిన్ । బాసటనైౖ యిటుండుటయు బాటి యగాదని ఇచ్ఛగించియా । వాసన భూరుహంబు జెన వాంఛితముల్ యొనగూర్చ లోకమున్ । శంసయొన పట్టబుట్టెనుక శంకరరాయుడనంగ మేదినిన్ ॥ (౧౪)

౨౩ కీర్తన.

కల్యాణిరాగం - అటతాళం.

పల్లవి

సభ జేశి కూచుండుడీ । శంకరదేవా । సభ జేశి కూచుండుడీ ॥

అనుపల్లవి.

సభ జేశి కూచుండి । సకలాసుజనులాకు । అభయా దానమ్ములిచ్చి । యానందమొందించా ॥ సభ జేశి ॥

చరణములు.

తుంబూరు నారదాదులు । మేనకాది । రంభ ఊర్వశి కాంతలూ । వీణేలు మీటూచు । నటనాము జేయూచు । తాళ మృదంగాది ధ్వనులు చేలంగాగ ॥ సభ జేశి ॥ (౧)

కనకాభరణంబులు । రత్నరుచిత । కంకాణ భుజ బందులు । మణులుమాణిక్యాది । మరిజీవరత్నాలు । పనిబూని కూర్చిన్నవే । శనహారములు మెరయ ॥ సభ జేశి ॥ (౨)

శ్రీభాగవత కృష్ణాని। శేవజేశి। చేరితిరాము క్తిని। యే రిమితో సాటి। యీ రేడుజగముల। లేరూ లేరని తెలశి। కోరివస్త్రిని మిమ్ము॥ సభజేశి॥ (౩)

ఫీల్ ఖానావారందురూ। త్రిలోకము। లోకూలుపూజింతురూ। వరనా మెపల్లిని। వాసూలైయున్నట్టి। పురుషశింహ్మావ్వపరమ। పురుష్శ్రీశంకార॥ సభజేశి॥ (౪)

బూరుగు నరశింహచార్యులూ మీపాదముల। పూజించాకోరున్నాడూ। సారాములేని సంసారాముఃదించి। చేరికాతో భక్తాజనులలో జేచూక॥ సభ॥ (౫)

శ్రీకృష్ణశంకరాదేశిక ప్రభుమహరాజుకీజై.

శ్లో॥ శ్రీనాథుడు నిజప్రభావమెరుకన్। జేయంగబా వచ్చిఫీ। జ్ఞానాశంకరరావు రూపుడై। రంగతుకృష్ణగుర్వాస్యజశ్రీ వాక్యంబెరిగించె తద్గురుకృపాశ్రిత సుజ్ఞానమున్ బూనె న్వేంకట రామదాస వసుడొప్పెన్ మూల మఃశ్లాఘ్యుడై॥ (౬)

౨౭ కీర్తన.

రాగం - నాదనామక్రియ - అటతాళం.

పల్లవి.

శంకరేంద్రుని వేగదెమ్మా। నాదుసంకటంబులు బాపవమ్మా॥

అనుపల్లవి.

పంకజాక్షిరో పోయి పదిలముగ నామనవి పొంకముగ వినజెప్పి పొలతిదయబుట్టించి ॥ శంకరేంద్రుని ॥

చరణములు.

ముందునాయెందు కరుణుంచీ । నాదు మందబుద్ధుల నెల్ల ద్రుంచీ । సందేహమేందుకీ । సమయమున రమ్మనుచు। బిందుకళనాదులను పొందించి విడచినా ॥ శంక ॥ (౧)

పండువెన్నెల జూపెనమ్మా । నాదు। ప్రాణములేవారి పాంమమ్మా । అందముగ సహస్రారమందున బాలుంణ్ణి। ముందునానేత్రముల కందించినట్టి ॥ శ్రీశంక ॥ (౨)

అష్టాంగయోగములలోనీ । గోప్య । మంతజూపెనె నీలవేణీ । అష్టమదములు ద్రుంచినిష్టతోనుండుమని దుష్టజనులతో పొందుస్పష్టముగ వద్దనిన ॥ శంక ॥ (3)

మహావాక్యములు నాల్గుదెల్పి । వాటి।మమతవెంటనె బాగదెల్పి । యిగోచూడు పరమపథమిదుగో పరిపూర్ణంబు। యిదిమూలధమంచుపదిలముగజూపించె॥శం॥(౪)

ఈశరీరము స్వప్నమందూ । దోచు । వాటివలెనె లేవుదెందూ । గానయెరుకను నమ్మరాదనుచు ఘనులెంచి, నార్రనుచు । నాటించినన్ను కృపనేలిన ॥ శంక ॥ (౫)

వేమిజెప్పుదువారి మహిమా । నాకు । నోపాడఢేస

క్షీయవినుమా। యీమహిలోవారిసా । టేమహాత్ములు లేరు । నామనోహరుడై । నన్నుకడతేర్చిన్నా॥శం॥ (౬)

శ్రీభాగవత కృష్ణమూర్తి । వేషముమరదాల్చెనే విష్ణు మూర్తి । యీకృష్ణదేశికేంద్రుని శేవలోనుంచి। బాశియె టుజనడమ్మా భక్తిగలవాడమ్మా ॥ శంక ॥ (౭)

ఫీల్ఖాన వారందురమ్మా । వారిప్రియశిష్యుడనె ము ద్దుగుమ్మా । తలచినంతనె మనసుపలుచనై చలనమా । అ లవేణిసేవైన అతిశీఘ్రముగబోయు ॥ శంక॥ (౮)

నాంపల్లిపురవాసుడమ్మా । లక్ష్మీవరసమాంబకు నా థుడమ్మా యీతీరుగుర్తునే । నీతోటిజెప్పితిని, నాతోడె యితరులకీయంతు దెల్పకను ॥ శంక ॥ (౯)

పాదదర్శన మప్పుమనుచూ । బహుగప్రార్థించెమి మ్ము రమ్మనుచూ । గోగులావంశమందాగయ్య యనుదా సు । డీగతిని మొక్కబెట్టినాడనుచు త్వరితముగ॥శం॥ (౧౦)

శ్రీసద్గురు మహారాజుకీజై.

మాదిరాజు సుర్యారావుకృతం.

ఉ॥ శంకరరాయసద్గురు విశేషతరోక్తి సుధారసంబు ప్పా । త్పంకరుహంబు బొందహరి పాదములన్ గనుచన్ స చాళిరా । ట్సంకటముల్ హరింపఅజిటన్ పనిబూనుచు మూలమళ్ల స।ద్వేంకట రామదాసుడు భువిన్ విలసిల్లును

రాయచూరిలోన ॥ శంక ॥ (౧౧)

౨౯. కీర్తన.

హిందూస్తానిరాగం - గజల్

పల్లవి.

జోకుఛ్ కరనాహా, జల్దీకర్ । నహీం । అతాయేతన బఖకర్ ॥

అనుపల్లవి.

బనీ ఆదంక అప్పులాద్ హైం । మగర్ । పానీక । పుతలా హై ॥ జోకుఛ్ ॥

చరణములు.

ఇసీపర్ । భార్వసాకర్నా । వుమర్ కూ । ఆ ప్నెఖో దేనా ॥ జోకుఛ్ ॥ (౧)

నహీంవుమిన్నాదు । కాయంకా । కేహార్ నవున్హైంజు దాయిూకా ॥ జోకుఛ్ ॥ (౨)

అజబ్ దున్యాకి సూరత్ హైం కిసీకు, కూఛ్ । దిఖాంత్రీ హైం ॥ జోకుఛ్ ॥ (౩)

కుదురత్కేకా । దరెసీహైం । బూదునాబూదుక ర్తీహైం॥ జోకుఛ్ ॥ (౪)

అమన కుకోయి । జగహాభీనహీం।బజుజ్ మూంషాణదేకా కదుమూంకే ॥ జోకుఛ్ ॥ (౫)

వాః శంకర్ నామె ప్రభువర్ హై । దీనుదునియాసెలాంతమాహై ॥ జోతుఛ్ ॥ (౬)

వహీసే । మాయపై దాహై । వుసీజాన్రా । ఘనాభీహై ॥ జోతుఛ్ ॥ (౭)

ముగ్ధదేహా౽రహజర్ హై । కేమాయాతు । ఖుదావత్ హై ॥ జోతుఛ్ ॥ (౮)

ప్రభూకే । దర్ కాఖాదెంహై । కెబోధానందు ఆనందుహై ॥ జోతుఛ్ ॥ (౯)

మనాపుండరీక వరద హరి విఠేల్.

సీ॥ నరహరివని నిన్నునాత్మ శేవించెద । పురహరుండని నిన్నుపూజఁజేసి । నవనిధిదొరకవని నమ్మితిస్వర్గాధిపతిబ్రహ్మసూర్యుల పగిదినిన్ను । ధరణిపాలించెడు ధన్యులుమీతోనుసరిరారటంచునే చాటితిలను । సద్గురుండని నిన్ను సన్నుతిజేసియు దొరవనినమ్మితి దోషమెంచ । కిలనుబ్రోచెటి ప్రభువని యుంచుతోడ । భక్తిమార్గంబుతో నిన్ను ముక్తికొఱకు । ధరనుమూర్ఖుల్లు రాందాసుధన్యుడిలను । గురునిసేవించె । శంకరగురునిభువిని ॥ (౧౦)

30. కీర్తన. దృష్టాంతం - భక్తి

నాదనామక్రియరాగం - ఆదితాళం.

పల్లవి.

శంకరాచార్యులవారి । కింకరూడను ॥

అనుపల్లవి.

వృజినా। సంకూలామింకానను జూడా। శంకీలాకతల
యెత్తూనే ॥ శంకరా ॥

చరణములు.

సృష్టిస్థితిసంహారాములనూ। జేయాదలచీ సగుణూ
డైన। అష్టామూర్త్యవతారామితడం। డఖిలాజెనులూ
బొగుడూచుండే। శంకరా ॥ (౧)

అణిమాదీసిద్ధూలెనిమిది। యరుదెంచీ తనయందూ
గలుగూగుణమూలు పీనబలికినను। గైకొనుమానీ వేడు
కొనియేటి ॥ శంకరా ॥ (౨)

చదువాకనే చదుపూ నిచ్చి। జదివి వాటిలోతూ దె
లిసీ। చదుపూ లాసానినగనీతో। చదుపూనబెనగీ గెల
చిన ॥ శంకరా ॥ (౩)

శృతులా నిందా జేశేటి దుష్కృతులా మతమూలణచి
మంచి। మతమూలా నారింటిని యాతిలమీదా సంస్థా
పించిన ॥ శంకరా ॥ (౪)

మెరుపూ తెలుపునలుపు నలుపూ। లెనశీనాతమిన్నా
లేకందూ। తిరమూగానిలచీ మెరసెడు। దేవునిభక్తుల
కూజూపే ॥ శంకరా ॥ (౫)

నాలుగు మేనూలాకవలీ। నాణేమా వస్తువనూ దె

లపీ । నాలుగుమేనూలాజోలి । నయమూనా విడిపించి నట్టి ॥ శంకరా ॥ (౬)

తనుప్రాకెరుకా కందానట్టి । దానిమేల్కోగా జూపించీ । తనువెరుకాలశెంట్టిని కలగాదా చాకావినజెప్పి నట్టి ॥ శంకరా ॥ (౭)

షీలుఖానా వంశామందూనా। ప్రియమూతో తామవతారించి । కామూంధా కారూలగర్వ । మేమీ లేకుండా జేసిన ॥ శంకరా ॥ (౮)

ఆగామానిగ మాదివిద్యాల భ్యాశించా నెరుగానట్టి । బాగూగా మధురాకవియనటి । భక్తాసుర ఘూజామై నట్టి ॥ శంకరా ॥ (౯)

శ్రీశంకరప్రభు మహారాజుక్జై.

సీ॥ దాతదైవంబని ధరణిలో మీపాదపద్మముల్ సేవింతు పరమపురుష । హృదయంబులోపల సదమలధ్యానంబు కమలంబులలొ పూజగాంతునయ్య । నిరతంబు నీనామనేమంబు దప్పక నిశ్చలభక్తితో నిలతునయ్య । నేను దాసత్వంబునీకు సమర్పింతు నేప్పుశౌనన్నేలు నీరజాక్షు । ధరనుగోలాండపట్టణ గురువరుండు । విప్రకులమందు వెలశిన వేదవేద్య । వరుసఫీల్ఖాన శంకరవరుడు మాకు । మల్లవేంకటరాందాసు । మహిని నేలు॥ (౧౦)

3౧ కీర్తన. రాగం రేగుప్తి - యేకతాళం.

పల్లవి.

దర్శనమివ్వవే శంకరా। దాసపోషకా శంకరా॥

అనుపల్లవి.

అభయంబివ్వవే శంకరా। ఆశ్రితవత్సల శంకరా।
ఆనందరూప శంకరా। దివ్యామృత సేవితశంకరా॥దర్శ॥

చరణములు.

దీనపోషకా శంకరా। దివ్యప్రభావా శంకరా। సా
ధూజనావన శంకరా। శాశ్వతచరితా శంకరా॥దర్శ॥(౧)

మాయోద్ధారా శంకరా। మహామంత్రదాయకా శం
కరా। ఆత్మరూపకా శంకరా। అఘహారి పూజితశంక
రా॥ దర్శనమివ్వవె॥ (౨)

నామరూపనాశ శంకరా। నారదవరదా శంకరా।
ముక్తిదాయకా శంకరా।మూలవిచ్ఛేదనశంకరా॥దర్శ॥(3)

పూర్ణబోధకర శంకరా। పురాణపురుషా శం
కరా। అమితసూర్యసుత శంకరా। ఆనందదాయక శంక
రా॥ దర్శనమివ్వవే॥ (౪)

శ్రీనిజగురు మహారాజుకీజై.

(భజన)

హరగురుశంకర భాలానాడ్.

మనాపుండరీకవరద.

రాజారామచన్ద్ర మహారాజుకీజై.

మనాపుండరీక వరదహరివిఠేల్.

3౨ కీర్తన. బేగడరాగం - ఆదితాళం.

పల్లవి.

రాధామనోరంజనా । రాక్షసభంజనా ॥ రా ॥

అనుపల్లవి.

కామజనక సుకుమార మేరునగ । ధీరహీర వనమాల ధారిహరి ॥ రాధా ॥

చరణములు.

కంజాదళేక్షణ । కపటజన శిక్షణా । కారుణ్యవీక్షణ। కరివైరి మోక్షణ । కనకవసనకనకా సురభంజన । కమల మనోహర । కామితఫలదా ॥ రాధా ॥ (౧

కుందేందుహాసా । వైకుంఠవాస । కువలయపోష । కూర్మితోవాస । జనులపోషణ జేతువనుచు । నినుకాచు కయుంటిని । కావుమటంటిని ॥ రాధా ॥ (౨)

దీనజనపోషణ । పావనపావణ । దివ్యసులక్షణ । దీపితామోక్షణ । రాజరాజనుతకామ । సహితసూత్రామ వందితా గోత్రోద్ధరణా ॥ రాధా ॥ (3)

పాపసంహారా । పరమార్థవిచారా । భాగవత కృ

ష్టా । తీరేనాత్పృష్టా । శంకరేంద్రగురు కింకరుండసం ।
పూర్ణబోధక । నందదాసనుత రాధా ॥ (౪)

మనాపుండరీకవరద హరివిఠల్.

౯3 కీ ర న. రాగం శంకరాభరణం - ఆదితాళం.

పల్లవి.

అంబానను బ్రోవలేవా । నన్నెడ సేయుటధీవా ॥ అంబా ॥

అనుపల్లవి.

నిన్ను నమ్మియున్ననాతో । పంతములేలే । పశుపతి
రాణి ॥ అంబానను ॥

చరణములు.

పనగ్నవేణీ పంకజపాణీ । భండదనుజసంహారి లోక
ఉపకారి । దుష్టసంహారికుమారి ॥ అంబా ॥ (౧)

మహిషదానవమర్దని । మాసితశ్రీవర్ధని । దురితహా
రీ ।. దుష్టసూరీ । నవదుర్గానారాయణ ॥ అంబా ॥ (౨)

నామరూపవర్జితా । నాదుబిందూ కళాతీత । బు
ద్ధిదాయి నీబోధకరీ । పోషితలోకైకమాతే ॥ అంబా ॥ (3)

సోమ సూర్యలోచనీ । సూరిజనపోషిణీ । మహాం
మ్మాయి మధుకైటభమర్దిని । పరమేశ్వర పరిపూర్ణ
కటాక్షిణి ॥ అంబా ॥ (౪)

లలితాపరమేశ్వరి । రామార్చిత శ్రీకరీ । రామరూపీ

రాజ్యదాయి। రాక్షససంహారీ। రాజరాజేశ్వరీ॥అం॥ (౫)

శుంభాసురమర్దినీ। శోషితామర పోషిణీ। నీలకం ఠనపాయి। నిత్యసుఖదాయి। నమితబోధానంద। దాస శాశ్వతవరదాయి॥ అంబా॥ (౬)

3౮ కీ ర్త న. సురటరాగం - ఆదితాళం.

. ప ల్ల వి.

సదానిన్ను నేమదినిఁభజించెద। జననీ। శంకరీ। జ గజ్జననీశంకరీ॥

అ ను ప ల్ల వి.

ముదమొదవగ నీమృదుపదార్చ నలనొదగిసేయు। కద సికరుణగావుము॥

చ ర ణ ము లు.

వనములొసగు హిమగిరి వరసుత। ననుపరునిగ జూ డకుపరదేవతాఅంబా॥ సదా॥ (౧)

కపటనాటకీ। కామితఫలదే। కృపజూడుము లలితా త్రిపురసుందరీ। సదా॥ (౨)

ఆర్యవినుత మితధైర్యశౌర్య సౌందర్యమానిరాజు సూ ర్యరామనుతీ॥ సదా॥ (3)

భజన.

జగన్మోహనాకారాగదే। నీనగుమొగమిటు జూపిపో గదే॥ జ్ఞా॥

మహాపుండరీక వరదహరిపిళ్ళేల్.
రాజరామ చంద్రమహారాజుళ్ళై.
శ్రీమద్భాగవత శ్రీకృష్ణదేశిక ప్రభుమహారాజుళ్ళై.

౩౫ కీర్తన. జంఝూటిరాగం - అటతాళం.

పల్లవి.

సద్గురుసచ్చిదా । నందపరాత్పర। స్వామివిశ్వేశ్వర ।
సరగున బ్రోవవే ॥ సద్గురు ॥

అనుపల్లవి.

నీలకంఠనిను । నేగొనియాడగ । నేరనువినుదా । నేర
ములెంచక ॥ సద్గురు ॥

చరణములు.

అంబసహిత । త్ర్యయంబక ప్రమథులు । సందడిగొల్వ
గ । సరగునబ్రోవవే ॥ సద్గురు ॥ (౧)

రాజవినుతగో । రా. వందితా। కామదహనషా। త్రా
మ మనోహర ॥ సద్గురు ॥ (౨)

నాగవిభూషణ । నారదసేవిత । నారాయణసఖ । నా
దవినోద ॥ సద్గురు ॥ (౩)

పాపహరణనిను । ప్రణుతిసేయగా । జాలనునీకృప ।
జల్లుము వేగమె ॥ సద్గురు ॥ (౪)

శంకరనినుగొని । యాడగనే ని । శ్శంకుడనైతిని । స

ద్గురునాథా ॥ సద్గురు ॥ (౫)

ఆనందముతో । సంపూర్ణబోధఆ। నందదాసునకౌ ।
ప్రేమతో నేలుమి॥ సద్గురు ॥ (౬)

నమఃపార్వతీపతే హరహరమహాదేవా.

౩౬ కీర్తన.· యింద్రసభధాటి.

కల్యాణీరాగం - రూపకతాళం.

పల్లవి.

మోసమాయనే । నాబుద్ధికిమోసమాయనే ॥

అనుపల్లవి.

జన్మమెత్తిన నాటనుండీ । చేసినపనులేమనందు । శాం
తిమాని సేయరాని । చెరియలు నేజేశితిగద ॥ మోస ॥

చరణములు.

శ్రీగురుచింతమాని । స్త్రీలతోటి చెలిమిగోరి । వా
వులు నేమరిచిపోయి । వానిసేవిడచితిహా ॥ మోస॥ (౧)

కూటమిగా శిష్యులచణి । బూటకమనినిష్టజెడీ । భ్ర
ష్టూడానై । కష్టపడితి । దుష్టజనులతోటిగూడి॥ మోస॥ (౨)

యట్టకేలకు దిట్టముగా । ఘట్టిగురువు బోధలేక । వె
ట్టిపనులు జేయుచూనా।పొట్టనింపుకొనితుదకు॥ మో॥ (౩)

యీరీతిన కొన్నిదినములే । గినతుది భాగ్యవశమా। చే
తను శ్రీశంకరగురు । చెంతజేరక నాటినుండి॥ మోస॥ (౪)

రాశీఫ్న్యాసిచజీవా। యెదిరసీభ్రాంతిద్రోవా। గారవ
మునజేరదీశి। కరముశిరమందుంచనపుడే॥ మోస॥ (౫)

కరుణారస పూరముచే। కావరముల తొలగదోచి।
బోధానందా యనుచు చెవిని। జొకగ। బలుకాకమును
పు॥ మోసమా॥ (౬)

శ్రీమత్ప్విఖ్యాతనాశ్రీశంకరదేశిక ప్రభుమహారాజుకీజై.

గొంగులూరు - యల్లదాసకృతము.

32 కీర్తన. ముఖారిరాగము - అటతాళం.

పల్లవి.

శంకరా। దేశికప్రభుగారూ। పంకజా। నాభుని గొ
లచెదారూ॥ శంకరా॥

అనుపల్లవి.

నిక్కముగ నీకీర్తిజగములో। చొక్కమగు బంగారు
కన్నను। మెక్కువాయ నిజంబుగను। పరదిక్కు దిక్కు
లవెలశె దండిగ॥ శంకరా॥

చరణములు.

యిందందు చరియించా బోవ్వూ। అందారి పిమ్మ
ట నీవుగావ్వూ యిందువందల పొందుభవముల। జెందజే
యుట సందెటింగియు। యిందరాతియందు చిత్తము।
జెంది కరమానందమొందెవు॥ శంకరా॥ (౧)

సారామూ । లేనిసంసారో । సాగారామీ జేటి ధ
ర్మసారో । వారివీరిని జేరకనుసు । విచారమునునో ।
రూరుబల్కుచు । మారజనకుని దారిగనుగొను । వారనగ
విని నేరచించితి ॥ శంకరా ॥ (౨)

కాయామ స్థిరమానినమ్మి । కామక్రోధా ములన
టుజుమ్మి । న్యాయమును విడజాయకను । అన్యాయము
ను తెగగోయ దలచియు । తోయజాక్షుని మాయదెలె ।
ఉపాయమును యెడబాయవెన్నడు ॥ శంకరా ॥ (౩)

నీవెంతో సుజ్ఞానుడావూ । నిగమా । వాక్యములు
బల్కెదావూ । భావమున గురుదేవుడిక । సంజీవమనుకో
ని నీవెరింగియు । భూవలయమును । పావనుపర సేవ
జేసితి వీవరకుభళి ॥ శంకరా ॥ (౪)

సకలశాస్త్రములుజదివీ । సత్యాముదప్పనిచే । పదవీ ।
నికరముగనీ । వొకరికో సంచికదయాపర । ముఖముగాంచి
యు । సుఖమొనర్చిన సకలసద్గుణ । ప్రకటుపూ । సూక
లకును ప్రియుడవూ ॥ శంకరా ॥ (౫)

నాగాతల్పుని నమ్మినావూ । నధికా । ద్రోహములు
దృంచినావూ భాగవతశ్రీకృష్ణ దేశికప్రభుని । వ్యాత్మకము
లంబునందున । వేగముగ గోరియాడుచునుభవ । సాగర
ము లంఘించినాడవు ॥ శంకరా ॥ (౬)

—:రాగం - బేగడ - తాళం - త్రిపుట:—

ముక్తికాంతవని మునులెఱిగించిన । యుక్తులెల్ల మది
వింటి । ఆసక్తితోనిను గనుగొంటి॥ (౧)

ముక్తికాంతనని మునులెఱిగించితె । మూటి నంటకను
రమ్మి । మరిమూటిగెంటి యికలెమ్మి॥ (౨)

ఆరుపదియా పదియారును మీరితి । అఱివరోనన్నిక
జూడు- నీపతినని నన్నిక వేడు ॥ (౩)

తొమ్మిది దరువాజుల తాళములను తోశి వేశి నన్న
ద్దుగూ। నీదాసురాల నిదేమరుగూ ॥ (౪)

తొమ్మిదిమీరిన పిమ్మట । దశమద్వారమునను గను
గొంటి । నాదమనేకమువింటి॥ (౫)

దశమద్వారము జేరితెనీకును । దాసురాలనేగానా।
నిజదాసుదేవనిను మానా ॥ (౬)

గురుకరుణచే నిన్నరసితిగద నా । గుర్తు గనలేవా
శ్రీసద్గురుమూర్తెసాక్షి ॥ (౭)

గుర్తియీయాగమునందు ధరించిన । వర్తమానమే
విందు । కృపచేత నుడువవెముందూ ॥ (౮)

భాగవతుల శ్రీకృష్ణుడనుచునను । భావింతురె న్రాచె
లియా । నను సేవింతురె న్రాసఖియా ॥ (౯)

భావాభావాము మీఱినవారల । బాగుగమిముగను
గొంటి। నాభారమె మీదనియంటి॥ (౧౦)

ఫిలుఖానశంకర దాసుని-నీ- వేలుకోగదవెభామ । యి
పుడాదుకోనవెగుణధామా ॥ (౧౧)

నీవాక్యముల నేతల ధరించితిని । నీదానవె ననుగావు
మది ప్రేమచేతమము బ్రోవు ॥ (౧౨)

సరెనని సతిపతులిరువురు గూడుక । సరసములటు జా
లించి। బహుముఖియుచు ఆనందించి ॥ (౧౩)

యాలలు.

వేదాంతవిచారము.

ప్ర॥ నీవూనేనులేనిచోట । నీవూనేనులేకాకలిగి । మా
నకా సద్గురువూకృపచేతా ॥ వ్రూవ్రూసీతారామా । కాన
రాకాపోదామురారా ॥ (౧)

తల్లిమాయా తంండ్రిమాయ । తరుణిమాయ । తరచి
చూడ । మెల్లబాంధవులెల్లా మాయెరా ॥ వ్రూవ్రూసీతా
రామా । కల్లమాటా దలచాబోకురా ॥ (౨)

అష్టాంగయోగాములాలోనె । కష్టపాడే ప్రజాలకెల్లా
స్పష్టమూగా తెలియనేరాదు ॥ వ్రూవ్రూసీతారామా ॥
కష్టమే నష్టమైపోవురా॥ (౩)

ఉన్నదొకటి లేనిదొకటి । వున్నాదానిలో నెతోచె।
లేని దాన్ని వదలిపెట్టరా । న్రొన్రొసీతారామా । అన్నబా
స్నెసున్నా పెట్టారా ॥ (౪)

ఎందారెన్ని జెప్పినావా । రందారీతో వాదాడక।
ముందువెనుకా తిరిగిచూడరా। న్రొన్రొసీతారామా । నం
దిమాటాలాడాబోకురా ॥ (౫)

పుట్టితేమి - పెరిగితేమి - పొట్టకూటికి తిరిగితేమి । కొ
ట్టుకొనదూ గిట్టితేమిరా । న్రొన్రొసీతారామా। వట్టిమాటా
లు వదిలీతేమిరా॥ (౬)

చదివీచదివీచదివీ చూడూ । చదువూలాలో నేమిగ
లవో । చదువకాని చదువూజదవారా । న్రొన్రొసీతా
రామా। చదువువ్యర్థాణమాని తెలియూరా ॥ (౭)

వేదాంసారాతీతాబోధా । వేదావేదాంతూలా కెఱు
కా । వాదభేదములేకా తెలియూరా। న్రొన్రొసీతారామా
గాధాలానేమంటా బోకూరా॥ (౮)

శ్రీభాగావాతూలకృష్ణా । యోగిరాజేంద్రులా సేవా।
జేసితె దీనిజాడా తెలుసూరా । న్రొవొసీతారామా । ఆశ
పాశములెల్లా బాసూరా॥ (౯)

శీలూఖానా శంకాదూని । పిలచినంతనె । ।బాంతూ

లుణగె। చాలుచాలనియెఋకా వొలగెరా। వోవో సీతా రామా। మేలుమేలానిగురునిగలసెరా॥ (౧౦)

లేనివారూ లేనిచోటా। లేకాకల్లాలేని మాటా। లేని పాటాబాడిపోయీరి, వోవో సీతారామా। లేనిదానితో లేకాపోయీరి॥ (౧౧)

శ్రీకృష్ణ దేశిక ప్రభుసమర్థ
నిజగురుస్తవము, యింతటితో
ముగింపు. చేయడమయినది.
శ్రీసద్గురువేనమః.

